**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వారా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 82 ఆదివారం, జూన్ 23, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2




## కేంద్రం విధించే సర్‌ఛార్జీలు, సెస్‌ల వల్ల రాష్ట్రాలకు ఆదాయం తగ్గింది: భట్టి

కేంద్ర ప్రభుత్వం విధించే సర్‌ఛార్జీలు, సెస్‌ల వల్ల రాష్ట్రాలకు ఆదాయం తగ్గిందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఢిల్లీలో జీఎస్టీ కౌన్సిల్ సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రానికి ప్రయోజనం కలిగేలా జీఎస్టీ కౌన్సిల్‌లో సూచనలు చేసినట్లు చెప్పారు. కేంద్ర ప్రాయోజిత పథకాలపై పునఃసమీక్ష చేయాలని కోరామన్నారు. కొన్ని కేంద్ర పథకాలపై పునఃసమీక్ష చేసి కొత్త పథకాలు తీసుకురావాలని కోరినట్లు చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంచే స్కిల్ డెవలప్‌మెంట్‌పై దృష్టి సారించాలని కోరామన్నారు. దేశంలో ప్రజల మధ్య ఆదాయ అసమానతలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ పన్ను విధానం వల్ల రాష్ట్రాలకు ఆదాయం తగ్గినట్లు తెలిపారు. సర్‌ఛార్జీలు, సెస్‌లు 10 శాతానికి మించకూడదని తాము కేంద్రానికి సూచనలు చేశామన్నారు. నేడు ఢిల్లీలో 53వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశాలు జరిగాయి.

# శంషాబాద్‌లో హెల్త్‌హబ్!

## బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వ్యవస్థాపక దినోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ : ప్రపంచ నలు మూలల నుంచి ఎవరైనా హైదరాబాద్‌కు వస్తే అన్ని రకాల వైద్య సేవలు అందుతాయనే భరోసా కల్పించే విధంగా హైదరాబాద్‌లో హెల్త్ టూరిజం హబ్‌ను ఏర్పాటు చేయాలని తమ ప్రభుత్వం ఆలోచిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. శంషాబాద్ విమానాశ్రయం పరిసరాల్లో 500 నుంచి వెయ్యి ఎకరాల్లో అన్ని సదుపాయలతో ఈ హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. శనివారం బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి ఆడిటోరియంలో ఆస్పత్రి 24వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఆస్పత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచంలో అన్ని రకాల వ్యాధులకు వైద్యం అందించే విధంగా ఆధునిక సంపత్తితో హెల్త్ టూరిజం హబ్ ఉండే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. ఏ జబ్బుకైనా హైదరాబాద్ వెళ్లితే వైద్యం దొరుకుతుందనే నమ్మకం కల్పించేలా మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తామన్నారు. ప్రపంచంలో పేరు గాంచిన వైద్య సంస్థలకు ఇక్కడ అవకాశం కల్పిస్తామని చెప్పారు. ఇందులో బసవతారకం ఆసుపత్రికి కూడా కచ్చితంగా చోటు ఉంటుందని చెప్పారు. ఆటలో రాణించాలంటే నైపుణ్యం ఉన్న నాయకుడితో పోటీ పడటం అవసరమని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పుడు తనకు అభివృద్ధి, సంక్షేమంలో చంద్రబాబుతో పోటీ పడి పని చేసే అవకాశం వచ్చిందని చెప్పారు. తాను ముఖ్యమంత్రిగా రోజుకు 12 గంటలు కష్టపడదామని సిద్ధమపడ్డానని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ఇక ఆయన లాగే 18 గంటలుకష్టపడాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. ఇక రాష్ట్రంలో మంత్రులు, అధికారులు కూడా 18 గంటలు పని చేయాల్సిందేనన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు ప్రపంచానికే ఆదర్శంగా తయారు కావాలన్నదే తమ ఆశయమని చెప్పారు.





## సింగరేణిని రక్షించాల్సిన బాధ్యత కేంద్రానిది... కార్మికుల కష్టాలు నాకు తెలుసు: కిషన్ రెడ్డి

సింగరేణిని రక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సింగరేణి కార్మికుల కష్టాలు తనకు తెలుసునన్నారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... సింగరేణిలో కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉందని గుర్తు చేశారు. దీనిని కాపాడే బాధ్యత కేంద్రానికీ ఉందన్నారు. సింగరేణి అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం, విపక్షాలు రాజకీయం కోసం ఉపయోగించుకుంటున్నాయని విమర్శించారు. సింగరేణి దేశంలోని ఉన్నతమైన ప్రభుత్వరంగ సంస్థల్లో ఒకటని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లోపభూయిష్ట నిర్ణయాలతో సింగరేణిని ఆర్థికంగా, నైతికంగా దెబ్బతీసిందని ఆరోపించారు. చాలావరకు నదీ తీర ప్రాంతాల్లో బొగ్గు లభ్యమవుతుందన్నారు. బొగ్గును వెలికితీసే ప్రయత్నం చేసి... ఉపాధి అవకాశాలు పెంచుతామన్నారు. నీట్ పరీక్ష వివాదంపై కూడా కిషన్ రెడ్డి స్పందించారు. నీట్ పరీక్షలో ఎలాంటి లీక్ కాలేదన్నారు. ఒక ప్రశ్నాపత్రానికి బదులు మరో ప్రశ్నాపత్రం మాత్రమే ఇచ్చారన్నారు. ఆ విషయంలోనూ చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చడం లేదన్నారు. ఆరు గ్యారెంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి... హామీలను అమలు చేయడం లేదన్నారు. కేవలం ఉచిత ఆర్టీసీ బస్సు హామీని మాత్రమే అమలు చేశారన్నారు. ఇతర హామీలను అన్నింటిని విస్మరించారని మండిపడ్డారు.



## అసెంబ్లీలో చానళ్లపై నిషేధం ఎత్తివేత

### తొలి సంతకం చేసిన స్పీకర్ అయ్యన్న

అమరావతి, జూన్ 22 : ఏబీఎన్ ఆంధ్రజ్యోతి, ఈటీవీ, టీవీ 5 చానళ్లపై విధించిన నిషేధాన్ని శాసనసభ నూతన స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఎత్తివేశారు. స్పీకర్‌గా ఆయన తన తొలి సంతకాన్ని దీనికి సంబంధించిన ఫైలుపై చేశారు. 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన కొత్తలో మూడు చానళ్లపై నిషేధం విధించారు. ఆ చానళ్ల ప్రతినిధులు అసెంబ్లీ ప్రాంగణంలో అడుగు పెట్టకుండా ఈ నిషేధం ద్వారా అడ్డుకొన్నారు. ఐదేళ్లపాటు ఈ నిషేధం అమలైంది. ఆ నిషేధం ఆదేశాన్ని ఉపసంహరించాలని కోరుతూ టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర శనివారం అయ్యన్నపాత్రుడికి లేఖ అందచేశారు. ఈ నిషేధం ఎత్తివేతపైనే తొలి సంతకం చేయాలని నిర్ణయించుకొన్న ఆయన ఈ మేరకు ఫైలు తయారు చేయాలని అసెంబ్లీ అధికారులను ఆదేశించారు. స్పీకర్ ఎన్నిక పూర్తయి తన చాంబర్లోకి వచ్చాక పూజాదికాలు పూర్తి చేసుకొని ఆ తర్వాత ఈ ఫైలుపై తొలి సంతకం చేశారు. 'గత ప్రభుత్వ కక్ష సాధింపు ధోరణికి ఈ నిషేధం ఒక నిదర్శనం. అందుకే దానిని తొలగించాం. పత్రికా స్వేచ్ఛను కూడా హరించే విధంగా గత పాలకులు వ్యవహరించారు. ఈ నిషేధాన్ని తొలగించడం సంతోషంగా ఉంది' అని అయ్యన్న వ్యాఖ్యానించారు.

## తన కుమార్తెను ప్రేమ పేరుతో ట్రాప్ చేశారన్న మహిళ... వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



ఓ మిస్సింగ్ కేసుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీరియస్ గా దృష్టి సారించారు. ఇవాళ అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే ఆయన మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయానికి వచ్చారు. అక్కడ వివిధ రకాల బాధితులు పవన్ కల్యాణ్ ను కలిసి వారి సమస్యలు విన్నవించుకున్నారు. భీమవరంకు చెందిన శివకుమారి అనే మహిళ తన మైనర్ కుమార్తె గురించి చెబుతూ కన్నీరుమున్నీరైంది. విజయవాడలో చదువుతున్న తన కుమార్తెను ప్రేమ పేరుతో ట్రాప్ చేసి కిడ్నాప్ చేశారని, 9 నెలలుగా తన కుమార్తె జాడ తెలియడంలేదని శివకుమారి వెల్లడించింది. మాచవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని, అయితే, తమ కుమార్తె జాడ తెలిసినా పోలీసులు స్పందించలేదని ఆమె ఆరోపించింది. జాడ తెలిశాక కూడా తమ బిడ్డను తమకు అప్పగించడంలేదని శివకుమారి తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఆ మహిళ బాధను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సానుకూలంగా విన్నారు. ఆమె గతంలో ఫిర్యాదు చేసినప్పటి ఎఫ్ఐఆర్ కాపీని పరిశీలించిన పవన్ కల్యాణ్... వెంటనే మాచవరం సీఐకి ఫోన్ చేసి మిస్సింగ్ కేసు వివరాలు తెలుసుకున్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా, జనసేన పార్టీ వాహనంలోనే శివకుమారి కుటుంబ సభ్యులను, జనసేన నేతలను మాచవరం పోలీస్ స్టేషన్ కు పంపించారు.



## టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేతగా లావు శ్రీకృష్ణదేవరాయలు

ఎల్లుండి (జూన్ 24) నుంచి లోక్ సభ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో, టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేతగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు నియమితులయ్యారు. ఇవాళ ఏపీ అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం సీఎం చంద్రబాబు టీడీపీ పార్లమెంటరీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోనే పార్టీ పార్లమెంటరీ నేతను ఎంపిక చేశారు. ఇక, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా బైరెడ్డి శబరి, దగ్గుమళ్ల ప్రసాద్ రావు, కోశాధికారిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను చంద్రబాబు నియమించారు. లోక్ సభలో పార్లమెంటరీ పార్టీ విప్ గా హరీశ్ బాలయోగిని నియమించారు. ఏపీలో మొత్తం 25 ఎంపీ స్థానాలు ఉండగా, ఇటీవలి ఎన్నికల్లో టీడీపీ 16 స్థానాలు గెలుచుకుని సత్తా చాటింది. ఎన్డీయేతో పొత్తు నేపథ్యంలో, ఇద్దరు టీడీపీ ఎంపీలు కేంద్ర క్యాబినెట్లో చోటు సంపాదించారు. శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రిగా నియమితులు కాగా, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖల కేంద్ర సహాయమంత్రిగా నియమితులయ్యారు. యువతకు పెద్ద పీట వేస్తున్న చంద్రబాబు... ఇప్పుడు టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత ఎంపిక విషయంలోనూ యువతకు ప్రాధాన్యతనిచ్చినట్టు లావు శ్రీకృష్ణదేవరాయలు నియామకంతో స్పష్టమవుతోంది. 2019 ఎన్నికల్లో వైసీపీ తరపున నరసరావుపేట ఎంపీగా గెలిచిన లావు శ్రీకృష్ణదేవరాయలు... 2024 ఎన్నికల ముందు టీడీపీలో చేరారు. సిట్టింగ్ స్థానం నుంచే పోటీ చేసి వైసీపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ పై ఘనవిజయం సాధించారు.

## తీన్మార్ మల్లన్న గారికి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలి

## కొంగటి రాజ్ కుమార్‌లి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్.



జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ నియోజవర్గం.జూన్ 22:/ప్రతినిధి సతీష్ పల్లె/గౌరవనీయలైన తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారికి హుజురాబాద్ నియోజకవర్గం తీన్మార్ మల్లన్న టీం తరుపున మా విన్నపం. గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో తీన్మార్ మల్లన్నా గారి మీద నమ్మకంతో టికెట్ ఇచ్చారు అదే నమ్మకంతో మల్లన్న గారు గెలిచినారు... 10సంవత్సరల కాలంలో కెసిఆర్ ప్రభుత్వం మీద అలుపెరుగనిపోరాటం చేసిన తీన్మార్ మల్లన్న గారు ఎన్నో అక్రమ కేసులు పెట్టిన ప్రతి పక్షం లేని సమయంలో ప్రజల గొంతుక అయ్యారు అదే గొంతుక కీలక నిర్ణయాలు తీసుకునే మీ కాబినెట్ లో ఉంటే ఏ నిరుద్యోగుల తరుపున గెలిచారో వాళ్ళకోసం పని చేసే అవకాశం ఉంది. విద్య విషయంలో ఎంతో నిబద్ధత కలిగిన వ్యక్తి మల్లన్న గారు మాత్రమే అని తెలంగాణ సమాజం విశ్వసిస్తుంది. కావున విద్యాశాఖ మంత్రిగా అవకాశం ఇవ్వాలని తెలంగాణ ప్రజలయొక్క గొంతును మీ పక్కన ఉంచుతారని ఆశిస్తున్నాం అని కొంగంటి రాజుకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో,కోవరాజు సాగర్ కమలాపూర్ మండల అధ్యక్షులు. హుజురాబాద్ తీన్మార్ మల్లన్న టీం సభ్యులు పాల్గొన్నారు..!




## సిఎం రేవంత్ చిత్ర పటానికి పాలాభిషేకం..

జన సముద్రం న్యూస్ కరీంనగర్ జూన్ 22:/ప్రతినిధి /సతీష్ పల్లె/సైదాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంత సుధాకర్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులందరికీ గడువులోగా ఏకకాలంలో 2లక్షల వరకు రుణమాఫీ చేయాలని మంత్రి మండలి నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ నాయకులు, రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

## చేసిన బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.22, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో పోచంపల్లి రోడ్డు చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఒకే దఫా రుణమాఫీ చేయలని నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషమన్నారు.ఈ సంతోషకరమైన వార్తతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులు జేజేలు పలుకుతున్నారని.వ్యసాయం దండగ అనే సందర్భం నుండి వ్యవసాయ పండగల చేసుకునే విధంగా సీఎం చేశారన్నారు.రైతులను అభివృద్ధి చెందవిధంగా ఈ ప్రభుత్వం చూస్తుంద న్నారు.బీబీనగర్ మండల రైతుల పక్షాన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి,ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,ప్రజ ాప్రతినిధులు ,రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన సబ్ స్టేషన్ కు భూమిపూజా

జనసముద్రం చిన్నంబావి /జూన్ 22 చిన్నంబావి మండల కేంద్రం లో రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు గారి సహాయ సహకారాలతో అభివృద్ధిలో భాగంగా చిన్నంబావి మండలం వెల్టూరు గ్రామంలో విద్యుత్ సమస్యల దృశ్య ఒక కోటి 80 లక్షల రూపాయలతో నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి ఈరోజు చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శ్రీ కొత్త కళ్యాణ్ కుమార్ భూమి పూజ చేశారు.గత ప్రభుత్వ పాలనలో చిన్నంబావి మండలంలో అభివృద్ధి శూన్యం అని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు చిన్నంబావి మండలం మరియు గ్రామాలలో విద్యుత్ సమస్య లేకుండా చేస్తామని ఈ సందర్భంగా కొత్త కళ్యాణ్ కుమార్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ రామచంద్ర రెడ్డి,మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్, చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.చంద్రశేఖర్ యాదవ్,చిదంబర్ రెడ్డి,బీచుపల్లి యాదవ్, బాలు యాదవ్,మండల నాయకులు తేజా రెడ్డి, రంజిత్,తాజా మాజీ సర్పంచులు..కాంగ్రెస్ పార్టీ నాయకులు..కార్యకర్తలు.. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక పరిశ్రమలలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

## - గడ్డం వెంకటేష్ (డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి)



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.22,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్:-యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అనేక పరిశ్రమలు ఉన్నాయని వాటిలో మాత్రం స్థానికంగా ఉన్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ఇతర రాష్ట్రాల నుంచి బీహార్,మధ్యప్రదేశ్,ఒరిస్సా, బెంగాల్,ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల వారికి ఎక్కువ అవకాశాలు ఇవ్వడం వల్ల స్థానిక యువత ఉద్యోగ అవకాశాలు లేక, ఉపాధి లేక గ్రామాలలో కుటుంబాలు గడవక అనేక ఇబ్బందులు పడుతున్నారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. శనివారం మండలంలోని ముగ్దుంపల్లి గ్రామంలో యువజన సర్వే నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా బీబీనగర్ మండల పరిధిలో అనేక పరిశ్రమలు ఉన్న స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం వల్ల స్థానిక యువత హైదరాబాద్, భువనగిరి ఇతర ప్రాంతాలకు వెళ్లి చాలీచాలని వేతనాలతో ఉదయం నుండి రాత్రి వరకు వెట్టిచాకిరి చేసి వస్తున్నారని వారు అన్నారు. స్థానికంగా ఉన్న పరిశ్రమలు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా, చట్టం ప్రకారం స్థానిక యువతకు స్థానిక పరిశ్రమలలో 60 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉన్న ఏ ఒక్క పరిశ్రమ కూడా వాటిని అమలు చేయకుండా యదేచ్ఛగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారిని పనిలో పెట్టుకుని స్థానిక యువతను మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలలో ఏదైనా ప్రమాదం జరిగినా బయటికి రాకుండా లో లోపలనే కుటుంబ సభ్యులతో కుమ్మక్కయి వ్యవహారాలు నడిపిస్తున్నారని వారు అన్నారు. అదేవిధంగా గ్రామాలలో పొల్యూషన్ విపరీతంగా ప్రవహిస్తున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు కనీసం స్పందించడం లేదని వారన్నారు.వీరితోపాటు డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బండారు శ్రవణ్,యువకులు భరత్, డప్పు బాలకృష్ణ,భార్గవ్,పెరుమండ్ల శివ,సమీర తదితరులు పాల్గొన్నారు.

# మనిషి మంచి ఆరోగ్యంతో ఉండటమే అసలైన సంపద

## పెద్దపల్లి జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన హై కోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద



జనసముద్రం : జూన్ 22 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద తెలిపారు. శనివారం రోజున పెద్దపల్లి జిల్లా న్యాయాధికారుల సమీక్షా సమావేశానికి విచ్చేసిన హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నందకు పెద్దపల్లి ప్రిన్సిపల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి డాక్టర్ డి.హేమంత్ కుమార్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లకిడి భాస్కర్, జనరల్ సెక్రటరీ కోటగిరి శ్రీనివాస్, ఇతర న్యాయవాదులు, సుల్తానాబాద్, గోదావరిఖని బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాదులు ఘన స్వాగతం పలికారు. అనతంరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన హై కోర్ట్ జడ్జ్ తరువాత కోర్టు ప్రాంగణంలో మొక్కను నాటారు. కోర్టు ప్రాంగణంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, జిల్లా వైద్యారోగ్య శాఖ సహకారంతో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును హైకోర్టు జడ్జి ప్రారంభించారు. ఈ సందర్భంగా హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద మాట్లాడుతూ, దేవుని ఆశీర్వాదంతో పెద్దపల్లిలో హెల్త్ క్యాంప్ ప్రారంభించే అవకాశం కలగడం తనకు సంతోషంగా ఉందని, మంచి ఆరోగ్యం ప్రతి మనిషికి అవసరమైన ప్రాథమిక అంశమని, మహాత్మా గాంధీ చెప్పినట్లు మనిషికి అసలైన సంపద మంచి ఆరోగ్యంగా ఉండటమేనని, బంగారం వెండి ఆభరణాలు కాదని అన్నారు. దేశ జనాభా యొక్క ఆరోగ్య స్థితిగతులు ఆ దేశ అభివృద్ధిని సూచిస్తాయని, ఆరోగ్య వంతమైన ప్రజలు విద్య, ఉపాధి, అభివృద్ధి అంశాలలో ముందుంటారని అన్నారు. కరోనా మహమ్మారి అనంతరం ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత ప్రతి ఒక్కరికి మరింత తెలిసిందని తెలిపారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్యం అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయుష్మాన్ భారత్ వంటి వివిధ కార్యక్రమాలను సైతం అమలు చేయడం జరుగుతుందని అన్నారు. మనం మన ఆరోగ్యాన్ని సంరక్షించుకునేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, బ్యాలెన్స్ డైట్, ఫిజికల్ యాక్టివిటీ, వ్యాయామం చేయడం, పర్యావరణ సంరక్షణ వల్ల మంచి ఆరోగ్యం సాధ్యమవుతుందని అన్నారు. మనిషికి వచ్చే వ్యాధులను ముందస్తుగానే గుర్తిస్తే వాటిని త్వరితగతిన సరైన చికిత్స అందించి నయం చేయవచ్చని హైకోర్టు జడ్జి తెలిపారు. దేశంలో అధికంగా బ్రెస్ట్, యుటెరస్, లిప్ ఓవల్ క్యాబిటి క్యాన్సర్లు అధికంగా ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని, వీటిని ముందస్తుగానే స్క్రీనింగ్ చేసి గుర్తించగలిగితే సులభంగా నయం చేయవచ్చని తెలిపారు. హై బీపీ, హై కొలెస్ట్రాల్ వల్ల కూడా ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, మనం రెగ్యులర్ గా హెల్త్ చెకప్ నిర్వహించు కోవడం చాలా మంచిదని హైకోర్టు జడ్జి పేర్కొన్నారు. ఆసుపత్రికి ప్రజలు చాలా నమ్మకంతో తమ వ్యాధులను నయం చేస్తారని డాక్టర్లపై అమితమైన విశ్వాసంతో వస్తారని, సమాజంలో డాక్టర్లను దేవుడు స్థాయిలో గౌరవం అందిస్తారని జడ్జి తెలిపారు. వైద్యులు తమ విధులు నిర్వహించే సమయంలో ఎల్లప్పుడూ సేవా దృక్పథంతో ఉండాలని, మహాత్మా గాంధీ సూచించిన విధంగా ఇతరులకు మనం ఏం ఇస్తున్నామనే విషయాలలో ఆనందం ఉంటుందని, మనకు ఏం వస్తుంది అనే విషయంలో ఆనందం ఉండదని గమనించాలని హైకోర్టు జడ్జి తెలిపారు. మానవ సేవే మాధవ సేవ అనే అంశాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటూ విధులు నిర్వహించాలని హైకోర్టు జడ్జి సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఉన్నతాధికారులు ఏసీపీ జి. క్రిష్ణ, సి.ఐ. క్రిష్ణ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార, ఇతర వైద్య అధికారులు, స్టాఫ్ నర్సు, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మశిస్ట్, ఏ.ఎన్.ఎంలు, ఆశా కార్యకర్తలు, సంబంధిత అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర సభ్యులు ఈ.వెంకటేశ్వర్ రావు, జిల్లా చైర్మన్ రాజగోపాల్, వైస్ చైర్మన్ తూము రవీందర్, ఇతర సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు లేకుండా అడ్మిషన్ నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలల, కళాశాలలపై చర్య తీసుకోవాలి

## బిఆర్ ఎస్వీ నియోజక వర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ



జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్ :22జీవో నెంబర్ 1 ప్రకారం ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి.ప్రైవేట్ పాఠశాలలో పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు,టై బెల్టులు అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి.పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు ఫీజు రియంబర్స్మెంట్ తక్షణం విడుదల చెయ్యాలి.రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలి .పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచి, సొంత భవనాలు నిర్మించాలి. విద్యాసంస్థల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి.గుర్తింపు లేకుండా అడ్మిషన్ నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలల, కళాశాలలపై చర్య తీసుకోవాలి అని బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అధికారులను డిమాండ్ చేశారు. శనివారం కొండమల్లెపల్లి పట్టణములో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.......జీవో నెంబర్ 1 ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.ప్రైవేట్ పాఠశాలలో పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు,టై బెల్టులు అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి అని ఆయన కోరారు.పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు ఫీజు రియంబర్స్మెంట్ తక్షణం విడుదల చెయ్యాలి అని ఆయన కోరారు.రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలి అని ప్రభుత్వాన్ని కోరారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచి, సొంత భవనాలు నిర్మించాలి అని ఆయన అన్నారు.విద్యాసంస్థల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లి పరమేశ్, పందిరి హరికృష్ణ, కవాటి వెంకటేష్,కొర్ర బీమా నాయక్, లక్ష్మీకాంత్ తదితరులు ఉన్నారు



## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన యాదాద్రి బిజెపి నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.22,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి నాయకులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షుడు పాశం భాస్కర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,భువనగిరి పట్టణ,మండల బిజెపి అధ్యక్షులు బలరాం,సురేష్ రెడ్డి పాల్గొన్నారు.



## యాదాద్రి ఆలయంలో తనిఖీలు

యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.22)జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో కార్యనిర్వహణ అధికారి భాస్కరరావు శనివారం అకస్మిక తనిఖీలు చేపట్టారు.తనిఖీలో భాగంగా వంటశాల,కొండపైన కార్ పార్కింగ్ ఏరియా, కొండ దిగువన గల పుష్కరిణి,యాదారుషి ప్రదేశం,కల్యాణకట్ట,గిరిప్రదక్షిణ రోడ్డు,ప్రసాద తయారీ విభాగంలో పరిశీలించి సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను సిబ్బంది ద్వారా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు.



## ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్ :22ఈ రోజు చందంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద దేవరకొండఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదే శాను సారం మండల పార్టీ అధ్యక్షులు జర్పుల బద్య నాయక్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బద్యా నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఒకే దఫా రుణమాఫీ చేయాలని నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషమన్నారు. ఈ సంతోషకరమైన వార్తతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రైతులు జేజేలు పలుకుతున్నారని వ్యవసాయం దండగ అనే సందర్భం నుండి వ్యవసాయం పండుగల చేసుకునే విధంగా సీఎం చేశారన్నారు. రైతులు అభివృద్ధి చెందేవిధంగా ఈ ప్రభుత్వం చూస్తుందన్నారు. చందంపేట మండల రైతుల పక్షాన సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో అప్షన్ సభ్యులు సాదిక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయి రాథోడ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రమ్మి నాయక్, స్థానిక ఎంపిటిసి మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాండు నాయక్, తిరుపతి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఎడ్ల రాములు, యువజన కాంగ్రెస్ నాయకులు పగిళ్ల శివప్రసాద్, నాసిర్, భాస్కర్, నక్క నరసింహ, షద్దు, జ్యోషి, మాజీ ఉప సర్పంచ్ శక్రూ నాయక్, బాబు రామ్,రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 85వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.


## - జెండా ఎగురావేసిన బండారి శేఖర్



జన సముద్రం కరీంనగర్ ప్రతినిధి సతీష్ పల్లె//.కరీంనగర్ నగరంలోని తెలంగాణ చౌక్ లో ఘనంగా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 85 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జెండాను కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నాడు స్వాతంత్రోద్యమాన్ని ఎంతోగాను ముందుకు తీసుకువెళ్లిన మహోన్నతమైన వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో 1939 వ సంవత్సరంలో ఆనాడు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని స్థాపించడం జరిగిందని తెలిపారు. దేశంలో ఒక ప్రత్యామ్నాయ విధానమే లక్ష్యంగా నిరంతరం ఉద్యమాలు చేస్తూ ప్రజల కోసం పనిచేస్తూ ప్రజా శ్రేయసే లక్ష్యంగా ఫార్వర్డ్ బ్లాక్ ముందుంటుందని తెలిపారు . దేశం కోసం నేతాజీ ప్రజల కోసం ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అని నినాదంతో ఎంతో గాను ముందుకు వెళ్లి రాజకీయంగా ఎన్నో విజయాలను సాధించినట్లు తెలియజేశారు. భారతదేశం స్వాతంత్రం సాధించడంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారు ఎంతో గాను కృషి చేశారని వారి సేవలు ప్రజలు ఎప్పటికీ మరువరు అని వారి సేవలను కొనియాడారు. దేశంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ప్రజా సమస్యలపై నాటినుండి నేటి వరకు 85 సంవత్సరాలుగా పోరాటమే లక్ష్యంగా పూర్తిగా నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు . నిట్ పరీక్షలో జరిగిన పేపర్ లైకజి పై, అవకతవకలపై సుప్రీంకోర్టు జరిగితే విచారణ జరిపించి నీటి పరీక్ష మళ్ళీ నిర్వహించాలని, NTA ను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కోసం కరీంనగర్ జిల్లా కేంద్రంలో జూలై మొదటి వారంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అనేక ఉద్యమాలను పోరాటం చేయనున్నట్లు తెలిపారు. జూలై మొదటి వారంలో విద్యారంగ సమస్యలపై, ప్రజా సమస్యలపై ,మహిళా, యువజన సమస్యలపై ,పోరాటాలకు సన్నద్ధమవుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కురువెల్లి శంకర్, ప్రశాంత్ కుమార్, విద్యార్థి సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్, యువజన సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి బద్రినేత టియు సిసి నాయకులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీటి ట్యాంకు నిర్మాణం కు భూమి పూజ


## మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



జన సముద్రం న్యూస్, కోహెడ, జూన్ 22:( కోహెడ ప్రసాదరావు)సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామంలో శనివారం రోజున మిషన్ భగీరథ నీటి ట్యాంక్ నిర్మాణం నిమిత్తం భూమి పూజ కార్యక్రమా న్ని నిర్వహించారు. 60000 వేల లీటర్ల సామర్థ్యం గల మిషిన్ భగీరథ వాటర్ ట్యాంకును రవాణా శాఖ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారం తో మంజూరు చేయడం జరిగింది. అదనపు ట్యాంక్ నిర్మాణ భూమి పూజ కోహెడ ఎంపీపీ కొక్కుల కీర్తి , శనిగరం ఎంపీటీసీ కొంపెల్లి స్వప్న శశిధర్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్ ద్వారా ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ,భవిష్యత్తులో గ్రామంలో గ్రామ ప్రజలకు నీటి ఎద్దడి నివారణకు 60000 వేల లీటర్ల ట్యాంక్ ను మిషిన్ భగీరథ ద్వారా మంజూరుచేయడంజరిగిందని తెలిపారు. పనులు సకాలంలో పూర్తిచేసి నాణ్యతాయుతముగా ఉండేలా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం మంచినీటి సదుపాయానికి సముచిత స్థానాన్ని కల్పిస్తుందని ఆయన అన్నారు. గ్రామా ల్లో నీటి ఎద్దడి నివారణకు కృషి చేస్తామని ఈ సందర్భముగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కర్ర శ్రీహరి మాజీ సర్పంచ్ లు కర్ర జయశ్రీ, కర్ర రవీందర్ , గాదె శ్రీధర్ ,మిషిన్ భగీరథ డిప్యూటీ ఇఇ రుహీనా, ఎఇ ప్రియాంక,పంచాయతీ కార్యదర్శి చంద్రం, అబ్దుల్ రహిం, యన్. ప్రతాప రెడ్డి, కె. భిక్షపతి, యన్. అనిల్,దర్శనాల తిరుపతి, డి. రంగరెడ్డి, రాజమహ్మద్, రమేష్, రాజు, మరియు వాటర్ పంపుమెన్లు కనకయ్య దుర్గయ్య పాల్గొన్నారు.

## చూలు లేదు... ఈత లేదు.. నిత్యం లీటర్ పాలు..

## శ్రీరాముల పల్లిలో వింత లేగ దూ డ చూసేందుకు తరలివస్తున్న జనం



జన సముద్రం న్యూస్, కోహెడ, జూన్ 22: (కోహెడ ప్రసాదరావు)ఆలు లేదు. చూలు లేదు.. కొడుకు పేరు సోమలింగం అన్నచందంగానే, చూడు, ఈత లేకుండా నిత్యం లీటర్ పాలిస్తున్న వింత లేగ దూడ సంఘటన ఇది. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శ్రీరాముల పల్లిలో బండి రాజేశ్వరి అనే మహిళా రైతు ఇంట్లో ఈ ఆశ్చర్యకరమైన సంఘటన వెలుగు చూసింది. ఆమె వద్ద ఉన్న 17 నెలల లేగ దూడ ఉన్నట్టుండి గత వారం రోజుల క్రితం నుండి లేగ పొదుగును పాలు స్రవించడం సదరు మహిళా రైతు రాజేశ్వరి గమనించింది. అదే తడవు గా పాలు పితకడంతో లీటర్ వరకు చిక్కటి పాలు లభ్యమవ్వడంతో ఆమె సంభ్రమాచార్యములకు గురైంది. ఈ వింత సంఘటన ఆ నో టా,ఈ నోటా అందరికీ తెలియడంతో గ్రామంలోని ప్రజలు తండోపతండాలుగా వస్తూ ,సదరు లేగ దూడను చూసి ఆశ్చర్యానికి లోనవుతున్నారు. సహజంగా మూడు సంవత్సరములు పైబడిన పశువులు చూడు కట్టి, ఆపై నెలల నిండిన తర్వాత లేగ దూడలకు జన్మనివ్వడం మనం చూస్తున్నదే. కానీ వయసుకు తక్కువగా ఉన్న 17 నెలల లేగ దూడ, పైగా చూడు, ఈత లేకుండా పాలు ఇవ్వడం పట్ల సంభ్రమాశ్చర్యములకు గురవుతున్నారు. ఈ వింత సంఘటన చూసిన కొంతమంది ఇది కీడుకు సంకేతముగా సదరు మహిళా రైతుకు సూచించడంతో ఆమె భయంతో పండితుల వద్దకు వెళ్ళి పరిహారాలు కోరడం కనిపించింది. అయితే ఆవులు తమంతట తామే పాలు ఇవ్వడం పురాణాల్లో చదవమని , ప్రస్తుతం ఇలా జరగడం శుభసంకేతమే అంటూ పండితులు సెలవిచ్చారని ఆమె తెలిపింది . అయితే ఇలాంటి సంఘటన ఆ సహజమే అయిన హార్మోన్ల లోపంతో ఇలా జరుగుతుందని పశు వైద్యులు సెలవిస్తున్నారు.



## పండితాపురం పశువుల సంత వేలం పాట మరోసారి వాయిదా

కామేపల్లి జన సముద్రం జూన్ 22: రాష్ట్రంలోనే అతిపెద్ద పశువుల సంతగా పేరుగాంచిన పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలం పాటలో కనీస మద్దతు ధర రాకపోవడంతో సంత వేలం పాటను అధికారులు మరోసారి వాయిదా వేశారు. మండలంలోని కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న శ్రీ కృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలం పాట 9 నెలలకు గురువారం నిర్వహించారు.వేలంపాట లో కనీస మద్దతు ధర రాలేదని వాయిదా వేశారు మరలా తిరిగి శనివారం వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో ముగ్గురు గిరిజనులు పాల్గొన్నారు. వేలంపాట ఒక కోటి 30 లక్షలకు భూక్యా వీరన్న పాడారు. కనీస ప్రభుత్వ మద్దతు ధర ఒక కోటి 84 లక్షల 70,646 రూపాయలు రాలేదని అధికారులు సంత వేలం పాటను మరోసారి వాయిదా వేశారు. ఈ వేలం పాట ఇప్పటికి రెండుసార్లు వాయిదా పడింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కారేపల్లి రూరల్ సీఐ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై ప్రవీణ్ కుమార్ భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిప్యూటీ సీఈవో టి నాగలక్ష్మి, ఎంపీడీవో జి రవీందర్, ఏన్కూరు, ఖమ్మం రూరల్, రఘునాధపాలెం మండలాల పంచాయతీ ఆఫీసర్లు జీవి నారాయణ, రాజారావు, శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ హనుమంతరావు, కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి నెహ్రూ, వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు అనిల్ , సురేష్, రాజేష్ , రమేష్, శివ కోటేష్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## మర్రి ప్రమీల మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.22,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రేవణపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మర్రి నరసింహారెడ్డి తల్లి ప్రమీలమ్మ మరణించారు.శనివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రమీలమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్

వెల్దండ,జూన్,23(జనసముద్రం న్యూస్)ఇటీవల వెల్దండ గ్రామంలో మెకానిక్ పాండు చనిపోయిన ఇట్టి విషయాన్ని తెలుసుకొని సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ధ్యాప వెంకటయ్య, అన్యపు రామస్వామి, మెరుగు విష్ణు, గుద్దటి కిష్టాలు,వేముల వెంకటేష్, ఎండి అమీద్, తిరుపతి రెడ్డి, కొండిగారి శ్రీను, తుంగ శ్రీను, మట్ట రవి, మెరుగు రాజు, దేవేందర్, జంగిలి కొండలు, ఈదులపల్లి ఆనంద్, బాధపెల్లి రామకృష్ణ, బొక్కల చంద్రశేఖర్, ఉడుత పరమేష్, దేవిడ్, భయ్యా సాయి, ఎండిలిసమీర్, పుట్ట శివ, మట్ట భరత్ గౌడ్, మట్ట మల్లేష్, గడుసు రాజేష్, గంగాపురం శేఖర్, తదితరులు పాల్గొన్నారు



## కోహెడలో రేవంత్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ చిత్ర పటాలకు పాలాభిషేకం

### -అభిమానం చాటుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

జన సముద్రం న్యూస్ కోహెడ జూన్ 22: (కోహెడ ప్రసాదరావు)రైతులకు 2లక్షల రూపాయల లోపు రైతు రుణ మాఫీ చేస్తామని నిన్న కేబినెట్ లో తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ , సిద్దిపేట జిల్లా కోహెడ మండలం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు భీం రెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రైతులకు రుణ మాఫీ చేస్తామని ఎన్నికల హామీలో కాంగ్రెస్ నాయకులు,ఎంపీ రాహుల్ గాంధీ వరంగల్ లో జరిగిన రైతు డిక్లరేషన్ లో హామీ ఇచ్చారని,.వారు చెప్పిన హామీ మేరకు దాదాపు 31 వేల కోట్ల రూపాయల దాకా రుణమాఫీ తెలంగాణ రైతాంగానికి చేస్తున్నట్లు,ఈ హామీని ఆగస్ట్ 15 లోపు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా సమావేశం లో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ అంటేనే రైతుల కోసం నిరంతరం కృషి చేసే పార్టీ అని,ఎంత కష్టం అయినా కూడా ఏక కాలంలో తెలంగాణ రాష్ట్ర రైతులకు 2 లక్షల రూపాయల రుణ మాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి మీడియాకు స్పష్టం చేసినట్లు ఆయన వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు బలహీనవర్గాల సంక్షేమ శాఖ మంత్రి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలతో అభిషేకం చేసే కృతజ్ఞతలు చాటారు. ఈ సందర్భంగా వీరిని ఉద్దేశించి పొగుడుతూ నినాదాలుచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



## పడకేసిన పారిశుధ్యం..

జనసముద్రం న్యూస్ హుజురాబాద్ జూన్ 22: హుజురాబాద్ పట్టణంలోని వరంగల్ రోడ్డు గల ఏడవ వార్డులో పారిశుద్ధ్యం పడకేసింది.. మురికి కాలువల నుంచి వచ్చే మురికి నీరు %నూ% పెట్రోల్ బంకు దగ్గరకు చేరుకోవాలి.. అలాకాకుండా మురికి కాల్వలలో నీరు నిల్వ ఉండి బయటికి వెళ్లకుండా వాసన వెదజల్లుతుంది. ఇప్పటికి దాదాపు రెండు మూడు రోజుల నుండి మురికి నీరు పోకుండా నిల్వ ఉండి వాసన వెదజల్లుతుంది . దీనివలన మేము అనారోగ్య బారిన పడతామని , మున్సిపల్ కమిషనర్, చైర్మన్ చొరవ తీసుకొని ఈ సమస్యను వెంటనే పరిష్కరించగలరని వరంగల్ రోడ్డులో ఉన్న షాప్ యజమానులు కోరుతున్నారు.




## వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన.

జనసముద్రం న్యూస్ వనపర్తి జిల్లా జూన్ 22.నీట్ గ్రేస్ మార్కులు రద్దు చేయడం కాదు, పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలి.ఎన్.టి.ఎ ను రద్దు చేయాలి, ప్రస్తుతం ఉన్న వారిని ఎన్.టి.ఎ. బాధ్యతల నుండి తప్పించాలి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం.ఆది, మరియు నాయకులు కుమార్, సాయి,చరణ్,ఈశ్వర్, మహేష్ శ్రీలత,మాధవి తదితరులు పాల్గొన్నారు.







## పెబ్బేరు మండలం సుగూరు గ్రామంలో డా.బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరణ

పెబ్బేర్ జనసముద్రం న్యూస్ జూన్ 22.డా.బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరణ జరగడం సంతోష వ్యక్తం చేశారు యువకులు,డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతీయులకు పరిచయం చేయక్కర్లేని పేరు. అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుంది. అంటరానితనంపై ఆయన పూరించిన సమరశంఖం నేటికీ ఆగ్రహజ్వాలలు పెల్లుబుకుతూనే ఉంది ఉంది అన్నారు కలమూరి మల్లేష్.దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడాయనదళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ తన జీవిత కాలం చేసిన పోరాటం మరువలేనిది. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా నిలిచిపోయింది అన్నారు శివరాజ్

## పెబ్బేరు మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి జూపల్లి, ఎంఎల్ఏ మేఘారెడ్డి

పెబ్బేర్ జనసముద్రం న్యూస్ జూన్ 22. పెబ్బేరు మండలం సుగూరు గ్రామంలో డా. బి. ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి గారితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి గారు మాట్లాడుతూ అంబేద్కర్ చూస్తూ వారి ఆశయ సాధన కొరకు స్ఫూర్తి పొందాలని ప్రజలకు సూచించారు. సమాజంలో గౌరవం, ఆర్థిక స్వావలంబన సాధించడానికి విద్య ఒక్కటే మార్గమని చెప్పారు. పేదవారు సైతం ప్రైవేట్ స్కూల్ లో పిల్లలను చదివించి లక్షల రూపాయలు దారపోస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో నాణ్యమైన ఉపాధ్యాయులు లేక నాణ్యమైన విద్య ఉండదని, అదే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. పాఠశాలలకు అన్ని మౌలిక సదుపాయాలు సైతం సమకూరుతున్నందున తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించి గొప్ప వారిని చేయాలని సూచించారు. జాతీయ రహదారి 44 నుండి వెంకటాపూర్ వెళ్ళే రహదారి వయా బునియాదిపూర్ హైలెవల్ వంతెనను మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి , అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్ ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. 2.40 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన ఈ వంతెన జాతీయ రహదారి నుండి 3/8 నుండి 3/10 మధ్యలో నిర్మించారు. జాతీయ రహదారి నుండి సుగురు, వెంకటాపూరు గ్రామాలకు వెళ్లేందుకు సౌకర్యం కలిగింది. ఫ్లడ్ డ్యామేజ్ పథకం కింద వంతెనను రోడ్లు భవనాలు శాఖ నిర్మాణం చేసింది. పెబ్బేరు మండల అభివృద్ధి కార్యాలయంలో 40 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి జూపల్లి అందజేసారు.






# జర్నలిస్టుల హక్కులకూ చట్టం కావాలి

### అధ్యయనం, ప్రజాచ్కైతన్య వార్తలు మరిన్ని రావాలి

### ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూనే...

### జనం సమస్యల పరిష్కారానికీ కలానికి పని చెప్పాలి

### జర్నలిస్టులంతా సంఘటితంగా హక్కులు సాధించుకోవాలి

### టీడబ్ల్యూజేఎఫ్ కరీంనగర్ జిల్లా సమావేశంలో వక్తలు.

### అట్టహాసంగా నగరంలో ప్రెస్‌క్లబ్ ప్రారంభోత్సవం

జన సముద్రం న్యూస్ కరీంనగర్ జూన్ 22://.ప్రతినిధి సతీష్ పల్లె//కార్మికులు మొదలు ఆయా రంగాల్లో పని చేసే ఉద్యోగులందరికీ ఉన్న చట్టాల మాదిరిగానే జర్నలిస్టులకూ హక్కులు కల్పించేలా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సంక్షేమ పథకాలూ అందేలా చట్టాలు తీసుకురావాలి. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగానే ఉంటూనే ఎన్నో జనం సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్యంలో ప్రధాన భూమిక పోషిస్తున్న జర్నలిస్టులు తమ హక్కుల కోసమూ సంఘటితంగా ఉండాలి. నిరంతర అధ్యయనం, ప్రజా చ్కైనత్య కథనాలు అందిస్తూ సమాజశ్రేయస్సుల్లో తమకంటూ స్థానం పొందాలి' అని పలువురు వక్తలు వ్యాఖ్యానించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని భగత్‌నగర్‌లో టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌కబ్‌ను శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. అంతకు ముందు ముఖ్య అతిథులు, వివిధ రాజకీయపార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర, జాతీయనాయకులు జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన కరీం'నగర' మేయర్ వై. సునిల్‌రావు మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్‌కు అవసరమైన సౌకర్యాల కల్పనలో తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. తాను విద్యార్థి నాయకునిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించినప్పటి నుంచి మీడియా ప్రాధాన్యత, వారి అవసరం ఎంతగానో ఉందని నమ్ముతానన్నారు. ప్రభుత్వ వ్యవస్థల్లో ప్రజలకందించే సేవల్లో మీడియా కూడా నాలుగో స్తంభంగా ఉంటుందన్నారు. అనంతరం ఆల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల పేరుతో కొందరు ఇతర రంగాల్లో పని చేసే ఉద్యోగులు, వ్యాపారస్తులు అక్రిడిటేషన్‌కార్డులు పొందుతున్నారని, వారందరవీ రద్దు చేయించి, భవిష్యత్‌లో రాకుండా చర్యలు తీసుకోవాలని యూనియన్ నాయకులను కోరారు. నిజమైన జర్నలిస్టులు, ఫీల్డ్ మీద ఉంటూ నిరంతరం వార్తలు సేకరించే జర్నలిస్టుల్లో కొంతమందికి సంక్షేమాల్లో అన్యాయం జరుగుతోందని, వీటిపైనా పోరాడాలని, అందుకు తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రెస్‌క్లబ్ ప్రారంభోత్సవంతో జర్నలిస్టుల సమస్యల చర్చావేదికలకు, వారి సమావేశాలకు మంచి వేదికగా నిలుస్తుందని అన్నారు. మరో ముఖ్యఅతిథి సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ 'కట్టుకథలకు, పెట్టుబడులకు పుట్టిన కొన్ని విష పత్రికలు జనం సమస్యలను గాలికొదిలేసి, వారి స్వయప్రయోజనాలే లక్ష్యంగా వార్తలు ప్రచురిస్తున్నాయి' అని అన్నారు. అలాంటి యాజమాన్యాల కింద పని చేసినప్పటికీ ఎంతో మంది జర్నలిస్టులు ప్రజాసమస్యలు వెలికి తీయడంలో వెనుకడుగు వేయడం లేదని, అది అభినందించదగ్గ విషయమన్నారు. తెలుగు రాష్ట్రాల్లో చిన్న పత్రికలు, చానెళ్లు ఎన్నో ఏర్పడ్డాయని, వీటి పుట్టుక మరింత అవసరమన్నారు. దాని వల్ల ఎన్నో సమస్యలు మరుగున పడిపోయే అవకాశం ఉండబోదని, ప్రస్తుత రోజుల్లో



చిన్నపత్రికలు, చానెళ్లు ప్రభుత్వాలను వణికిస్తున్నాయన్నారు. కరీంనగర్‌లో ప్రారంభించిన ఈ ప్రెస్‌క్లబ్ అధ్యయన కేంద్రంగానూ జర్నలిస్టులు వినియోగించుకోవాలని కోరారు. వార్తలు రాసే ముందు నిజానిజాలు తెలుసుకుని ప్రచురించాలని, పక్షపాత ధోరణిలో కాకుండా ప్రజాహిత కథనాలు రాయాలని కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్ కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు నిరంతర అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంత్కెనా ఉందనిఅన్నారు. నేతలు చెప్పే ప్రసంగాలు, వారి ప్రకటన ప్రచురణేకాకుండా వాటి వెనుక ఉన్న మర్మం, జనహితమైనవా? కావా? అన్న కోణంలోనూ వార్తాకథనాల రచన మరింతపెరగాలన్నారు. ప్రస్తుతంలో రాష్ట్రంలోని ప్రభుత్వం రాబోయే రోజుల్లో అక్రిడిటేషన్ సంఖ్యను కుదించాలనే ఆలోచన చేస్తోందని, దీన్ని జర్నలిస్టులంతా సంఘటితంగా అడ్డుకుని పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కరీంనగర్‌లో ప్రెస్‌క్లబ్ ఏర్పాటుకు కృషి చేసిన సంఘం సభ్యులను అభినందించారు. అనంతరం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్‌కు వచ్చే విలేకరులు ఇక్కడికి గోడు వెళ్లబోసుకునేందుకు వచ్చే బాధితులకు అండగా నిలిచి వారి పక్షాన వార్తలు అందించాలన్నారు. ఇతర మీడియా పత్రికలు చదవాలని, ఒక టీవీ సైతం ఏర్పాటు చేసుకుని చానెళ్ల ద్వారా నిరంతర వార్తకథనాలనూ పరిశీలించాలన్నారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టుల ఇండ్ల సమస్యలు సహా పలు సంక్షేమాల కోసం ప్రభుత్వానికి ఇప్పటికే విన్నవించామన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఆర్నెళ్లు మాత్రమే గడుస్తుండటంతో జర్నలిస్టుల సమస్యల పరిష్కార పోరాటానికి కొంత విరామం ఇచ్చామని, రాబోయే రోజుల్లో స్పందించని పక్షంలో ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ నాయకులు ఆనందం మాట్లాడుతూ సభాప్రారంభోత్సవానికి వచ్చిన పాలక, ప్రతిపక్ష నాయకులను ఇక్కడి ప్రెస్‌క్లబ్‌కు శాశ్వత స్థలంలో భవన నిర్మాణమూ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఫెడరేషన్ సభ్యులు, కార్యవర్గంతో సమావేశమై భవిష్యత్ కార్యచరణపై రాష్ట్ర, జాతీయ నాయకులు చర్చించారు. ఈ ప్రెస్‌క్లబ్ ప్రారంభోత్సవంలో టీడబ్ల్యూఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కొమ్మెర తిరుపతిరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి సురేందర్‌రెడ్డి, మాజీ జడ్‌పీటీసీ జోగిరెడ్డి, ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండోజు శ్రీకాంత్ సహా జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొండ సత్తయ్య,హుజూరాబాద్ డివిజన్ అధ్యక్షులు యోహాన్, జిల్లా, డివిజన్ కమిటీ సభ్యులు, చట్ల శంకర్, రమేష్,సతీష్,భానుచందర్, రవికృష్ణ, రఫీక్, గణేష్, వెంకటరమణ, సంతోష్, ఖాజాఖాన్, శ్రీనివాస్, శ్రీరాములు, నవీన్, శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, రామరాజు, ఎల్లస్వామి సహా వివిధ మండలాల నుంచి సుమారు వంద మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.




## డీఈవో పై చర్యలు తీసుకోవాలి.

## పిడిఎస్యు మహబూబాద్ జిల్లా కమిటీ డిమాండ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూన్ 22 స్థానిక పట్టణ కేంద్రంలోని పిడిఎస్యు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భువనగిరి మధు మాట్లాడుతూ....ప్రైవేటు పాఠశాలలో ఇష్టానుసారంగా ఫీజుల దోపిడీ జరుగుతుంటే నిమ్మక్కు నేరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న డీఈవో రామారావుపై చర్యలు తీసుకోవాలని అన్ని విద్యార్థి సంఘాలు ఫిర్యాదులు చేసిన నేపథ్యంలో డీఈఓ రామారావు నిన్న ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. కానీ ఈ రోజే అది బట్టబయలు అయింది. పట్టణంలోని ఏకశిలా కార్పొరేట్ స్కూల్ లో పాఠ్యపుస్తకాలను, టైలను, బెల్టులను ఇతర సామాగ్రిని అమ్ముతున్న సమాచారంతో అక్కడికి వెళ్లి ధర్నా చేసిన విద్యార్థులకు డీఈఓ రామారావు నాకు సంబంధం లేదు, నేను రాలేను, నేను ఏమీ చేయలేను అనేటువంటి ఒక అసమర్థమైనటువంటి సమాధానం చెప్పడం జరిగింది. ఒక జిల్లా అధికారి విధంగా సమాధానం ఇవ్వటం అంటే దీన్ని ఏ విధంగా తీసుకోవాలో అర్థం కావాలి. కావున డిఈఓ రామారావుకి ప్రభుత్వం ప్రతి నెల జీతం ఇస్తుంది. అది సరిపోక ప్రైవేటు పాఠశాల దగ్గర లంచాలు తీసుకొని ఈ విధమైనటువంటి తప్పుడు సమాచారం ఇవ్వడం, నిర్లక్ష్యమైనటువంటి వైఖరిని అవలంబించడం జరుగుతుందని పి డి ఎస్ యు దృఢంగా భావిస్తుంది. కావున అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ప్రైవేటు పాఠశాలలను రద్దు చేయాలని వాటికి వాటికి కొమ్ము కాస్తున్న డీఈఓ రామారావు ని సస్పెండ్ చేయాలని పి డి ఎస్ యు డిమాండ్ చేస్తుంది. లేని పక్షంలో పై డిమాండ్ల సాధన కోసం దశల వారి ఉద్యమాలు కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా కోశాధికారి మునగాల మహేష్ టౌన్ అధ్యక్ష కార్యదర్శులు గుగులోతు విజయ్,సుష్మత్, దిలీప్, వివేక్, నితిన్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు. విప్లవ అభివందనాలతో....గుగులోతు విజయ్ పిడిఎస్యు టౌన్ అధ్యక్షుడు.

## టీఎస్ జేఏ) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా లింగంపల్లి నాగబాబు

## కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్న అసోసియేషన్ నాయకులు



జనసముద్రం ప్రతినిధి మునగాల తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ (టీఎస్ జే ఏ)రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా లింగంపల్లి నాగబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు నాగబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ అసోసియేషన్ లోకి వచ్చిన నాటి నుండి నాగబాబు అన్ని కార్యక్రమాలకు హాజరయ్యారని తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధి కోసం జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎంతో కృషిచేసిన నాగబాబు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం హర్షనీయం అన్నారు. అసోసియేషన్ అభివృద్ధి కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరిని కచ్చితంగా గుర్తింపు లభిస్తుందని యాదగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ దుర్గం బాలు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టిగుండ్ల రాము,రాష్ట్ర సహాయ కార్యదర్శి చిలుకల చిరంజీవి,సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడి రవి, సూర్యాపేట పట్టణ వైస్ ప్రెసిడెంట్ తాప్సి అనిల్,పట్టణ కార్యదర్శి దేశ గాని వెంకట్ గౌడ్ పాల్గొన్నారు



## బాధితురాలను పరామర్శించిన బి సి సంక్షేమ సంఘం

## గ్రామాలలో బెల్ట్ షాపులు నిలిపివేయా

ఖానాపూర్ నియోజకవర్గ జన సముద్రం న్యూస్ జూన్ 22 నిర్మల్ జిల్లా కడెం మండలంలో మహిళపై అత్యాయత్నం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అమరవేణి నర్సా గౌడ్ డిమాండ్ చేశారు శనివారం రోజున కడెం మండలంలో గల బాధితురాలి ఇంటికి వెళ్లి పరామర్శించారు గ్రామంలో అంగన్వాడి కేంద్రానికి కోడిగుడ్ల కోసం వెళ్తున్నా మహిళపై మద్యం సేవిస్తున్న యువకులు హత్య ప్రయత్నం చేయడం దారుణం అన్నారు అలాంటి దుండగులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారుగ్రామాలలో బెల్ట్ షాపులు మూసివేయాలని మద్యం అమ్మకాలు నిలివి వేయాలని బీసీ సంఘం నాయకులు కోరారు




## మహబూబాద్ జిల్లాకు మంత్రి పదవి

## ఇప్పించాలని మంత్రి సీతక్కను కోరిన బోడ రమేష్

### నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 22లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్ జిల్లా రివ్యూ మీటింగ్ కు విచ్చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క గారిని బొకేతో సత్కరించి మహబూబాబాద్ అతిపెద్ద గిరిజన జిల్లా ఈ జిల్లాలో అత్యధిక జనాభా గిరిజన లంబాడీ ప్రజలు కలరు ఈ జిల్లా ప్రజలు గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేలను ఎంపీలను ఎమ్మెల్సీ ను గెలిపించినందుకు గాను ఈ జిల్లాలో ఉన్నటువంటి గిరిజన లంబాడి ఎమ్మెల్యేలలో ఒకరికి మంత్రి పదవి ఇప్పించాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని బోడ రమేష్ నాయక్ కోరారు

### తెలంగాణ ఉద్యమకారుడు హఠాత్ మరణం గోపగాని వెంకన్న.




జనసముద్రం న్యూస్ జూను 22మహబూబాద్ జిల్లా బయ్యారం మండలంలో గోపగాని వెంకన్న హఠాత్ మరణం. గోపగాని వెంకన్న ప్రారంభంలో పిడిఎస్యూ కార్యకర్తగా, ఆ తర్వాత ఎమ్మెల్ పార్టీ కార్యకర్తగా జీవితాన్ని ప్రారంభించి టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి ఆపార్టీలో క్రియాశీల కార్యకర్తగా జీవితాన్ని కొనసాగించాడు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో బయ్యారం టిఆర్ఎస్ నుంచి కమిటీ సభ్యుడిగా ఉద్యమాన్ని వుదృతంగా కొనసాగించాడు ఆ ఉద్యమంలో వెంకన్న క్రియాశీల పాత్రను పోషించాడు. ఉద్యమ సమయంలో అనేక సార్లు పోలీస్ స్టేషన్లో రాత్రులు సహచరులు తో కలిసి నిర్బంధంలో గడిపాడు రాష్ట్రస్థాయిలో పొలిటికల్ జేఏసీ, విద్యార్థి జేఏసీలు ఏ ఉద్యమ పిలుపునిచ్చినా ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసిన దాంట్లో వెంకన్న వుండేవాడు. లెక్కలేనన్ని సార్లు అరెస్టులు, స్టేషన్లో నిర్బంధాలు,బైండోవర్ కేసులలో మిత్రుడు గోపగాని వెంకన్న వున్నాడు. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చేవరకు వెంకన్న బయ్యారం మండలంలో ఆ పార్టీలో మొదటి శ్రేణి నాయకుడిగా కొనసాగాడు. అధికారం వచ్చిన తర్వాత అనేక మంది వుద్యమ కారులలాగే ఆయనకూడా క్రియాశీల రాజకీయాలకు దూరంగా నెట్టివేయబడి వ్యక్తిగత జీవితానికి పరిమితమయ్యాడు. ఆయన అర్ధాంతరంగా అనారోగ్యంతో మరణించడం బాధాకరం. బయ్యారం మండలంలోని ప్రజలు కన్నీరు పర్యంతం చెందారు



## పునరావాస గృహాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

ఖానాపూర్ నియోజకవర్గ జన సముద్రం న్యూస్ జూన్ 22 కడెం మండలం లోని కొత్త మద్ది పడగా గ్రామ శివారులోని వచ్చిన మైసం పేట్ రాంపూర్ గ్రామాల ప్రజల పునరావాస గృహాలను నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సందర్శించారు ఈ సందర్భంగా గిరిజనులు వారి సమస్యలైనా ప్యాకేజీ 1 2 నేటికీ అందలేదని తమ కాలనీలో నీటి సమస్య రోడ్డు సమస్య తదితర సమస్యల గురించి కలెక్టర్ కు విన్నవించుకున్నారు దీనిపై కలెక్టర్ సానికూలంగా స్పందించారు వారం రోజుల్లోగా పెండింగ్ లో ఉన్న పనుల న్నీ పూర్తి చేయాలని అధికారులకు వారు ఆదేశించారు



## రైతు రుణమాఫీ పై మంత్రివర్గ నిర్ణయం హర్షనీయం

### – సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి ఫ్లెక్సీలకు పాలాభిషేకం

జనసముద్రం ప్రతినిధి మునగాలశుక్రవారం జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో రైతులకు ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలుపై నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని, రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతున్నదని బరాఖత్ గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాలే సామేలు అన్నారు. రాష్ట్ర క్యాబినెట్లో రుణమాఫీపై నిర్ణయం తీసుకోవడంతో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి ల ఫ్లెక్సీలకు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సామేలు మాట్లాడుతూ మాట ఇస్తే నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. తెలంగాణ ఇస్తానన్న హామీని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ అన్నమాట నిలబెట్టుకున్నారని గుర్తు చేశారు. 2022 మే 6న వరంగల్ రైతు డిక్లరేషన్‌లో.. రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. రాహుల్ మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ కి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రైతు రుణమాఫీ కోసం రూ. 31 వేల కోట్లు అవసరమని అయినప్పటికీ ప్రత్యేకంగా సబ్ కమిటీ ఏర్పాటు చేసి ఆగస్టు 15 లోపు పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. 2006లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో 13వేల కోట్లతో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేసి రైతుల సంక్షేమం కోసం పాటుపడే ప్రభుత్వముగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డం చంద్రారెడ్డి,రణబోతు రామిరెడ్డి,వీరారెడ్డి, కుందూరు పిచ్చిరెడ్డి,దొంతిరెడ్డి మోహన్ రెడ్డి, రామనర్సిరెడ్డి,నర్సిరెడ్డి, చోగొండి శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, మాదాసు నాగయ్య, వీరాచారి, ముకర వీరయ్య, గడ్డం కోటేశ్వరరావు, జిల్లేపల్లి నాగయ్య, రాంబాబు, వెంకన్న,అక్బర్, నాగుల్ పాషా, కొటేష్, రాయి వీరాబాబు, పలువురు రైతులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

# ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**



మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్.22శనివారం ఐ.డి.ఓ.సి లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల సమీక్షా సమావేశానికి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన ముఖ్య అతిదిగా రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ శాసనసభ సభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మునిసిపల్ చైర్ పర్సన్ డాక్టర్ పాల్వాయి రాం మెహన్ రెడ్డి లతో కలిసి సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ద్వారా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజల సమస్యలను పరిష్కరించేలా సమీక్షలు నిర్వహించి, టార్గెట్ లను నిర్దేశించుకొని పనిచేయాలని, ప్రభుత్వ పథకాలు న్యాయంగా లబ్ధిదారులకు అందేలా, స్మార్ట్ గా ఆలోచించి టెక్నీకల్ గా పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ఉత్తమ విద్యను అందించే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రతీ పాఠశాలలో మత్తు పదార్థాల పై అవగాహన తరగతులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఐ.టి.డి.ఏ పరిధిలోని మండలం కేంద్రాలలో గురుకులాలు, ఏకలవ్య పాఠశాలలో ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలలో చుట్టు పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలని, రోజు వారీగా హాస్టళ్లను తనిఖీ చేయాలని , అదేవిధంగా ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటించి విద్యాబోధన, నాణ్యమైన భోజనం అందించాలని, సరకుల అక్రమ రవాణా జరుగకుండా కఠినంగా వ్యవహరించి అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నకిలీ విత్తనాలపై దృష్టి సారించి జిల్లాలోని టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని, ఎరువుల, విత్తనాల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా సాంక్షన్ అయి ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని, ఎక్కువగా పెండింగ్ ఉన్న పనులలో కాంట్రాక్టర్లకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. కల్వర్టు నిర్మాణ పనులకు ఆటంకం కలుగకుండా ఫారెస్టు డిపార్ట్మెంట్ సమన్వయం తో పనుల పూర్తికి సహకరించాలని అన్నారు. సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ పాఠశాలల్లో పరిశుభ్ర వాతావరణం, నాణ్యమైన ఆహారం పిల్లలకు అందించాలని, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సెగ్రిగేషన్ షెడ్లు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీల ద్వారా మొక్కలు అందుబాటులో ఉంచుకొని, గ్రామానికి చివరలో పండ్ల మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళ ఆర్థికాభివృద్ధి కోసం మహిళా సంఘాలకు ప్రభుత్వం ద్వారా ఆమోదించిన యూనిట్లకు బెనిఫిషరీస్ గుర్తింపు త్వరగా జరగాలని అన్నారు. జిల్లాలో మహిళా క్యా%శీ%టీన్ లను ప్రారంభించడానికి అనువైన స్థలాలను గుర్తించాలని అన్నారు. మహిళల ఆర్దికాభివృద్ధికి తోడ్పడేందుకు వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అధికారులు అందించాలన్నారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, నిరంతరం గస్తీ నిర్వహించాలని, గంజాయి కేంద్రాలను గుర్తించాలని అన్నారు. చిన్న పిల్లలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ తయారు చేసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని పోలీసు అధికారులకు సూచించారు.ఎం.పి పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, గవర్నమెంట్ దవాఖాన కు వచ్చే రోగులతో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, డాక్టర్లు పేషేంట్లకు జబ్బులకు తగ్గట్టుగా మందులుగాని, ట్రీట్మెంట్ గాని ఇవ్వాలని మోతాదుకు మించి డోసు ఇవ్వకూడదని అన్నారు. అధికారులు స్కానింగ్ సెంటర్ల పై నిఘా పెట్టాలని, తనిఖీలు నిర్వహించాలని, మేల్, ఫీమేల్ నిష్పత్తి పై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అన్నారు.ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ మాట్లాడుతూ జిల్లాలోని పలు మండలాలో ట్రాన్స్కో అధికారులు వ్రేలాడే కరెంటు తీగలను సరిచేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ప్రమాదవశాత్తు జరిగే మరణాలను నివారించాలని, నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా కు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు ఏమేమి పంటలు వేస్తే లాభదాయకంగా ఉంటుందో అవగాహన కల్పించాలని, భూ పరీక్షల నమూనాలను సేకరించాలని అన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి స్కీం ఎక్కువ మందికి లబ్దిచేకూరేలా చూడాలని మంత్రిని కోరారు.ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూఅధికారులు సామాజిక భాధ్యతో పనిచేయాలని విద్య, వైద్యంపై నిర్లక్ష్యం వహించకుండా పనిచేయాలని అన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి అవసరాలను తీర్చాలన్నారు. రౌడీ షీటర్లపై, భూకబ్జా దారులపై ఉక్కుపాదం మోపాలని, ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లా లో క్రైమ్ రేటును తగ్గించాలని అన్నారు.మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ గ్రామాల్లో నర్సరీలలో ఉన్నటువంటి పండ్ల మొక్కలు నాటే విధంగా చర్యలు చేపట్టాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామ అవసరాలకు ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో అవసమైన పనులను చేపట్టాలన్నారు. గ్రామ సభలు నిర్వహించి గ్రామానికి అవసరమైన పనులను ఆమోదించి పనిచేయాలని అన్నారు. జిల్లాలో సికిల్ సెల్ వ్యాధి బారిన పడిన వారిని ప్రత్యేక దృష్టితో తగు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన పరచాలని అన్నారు. గ్రామాల్లో క్యా%శీ%పు లను నిర్వహించి ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. వైద్యులు హాస్టళ్లను తనిఖీ చేసి విద్యార్దులకు ఆరోగ్య పరమైన పలు సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ గ్రామాలలో వర్షాకాల ప్రభావం వలన ప్రజలు జబ్బుల బారిన పడకుండా అధికారులు త్రాగునీరు, పరిశుభ్రతపై ద్రుష్టి సారించాలని మండల వైద్య కేంద్రాలలో ఎప్పటికప్పుడు అవసరమైన మందులు అందుబాటులో ఉండే విధంగా వైద్యాధికారులు చూసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా లోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల చదువుపట్ల ప్రత్యేక దృష్టి సారించామని, ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అన్ని మౌలికమైన,వసతులతో కూడిన విద్యా బోధన, పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, జిల్లాలో పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో ఉత్తమంగా వచ్చాయని, అదే విధంగా పాఠశాలల ప్రారంభానికి ముందే విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ చేయడం జరిగిందని, మహిళల ఆర్థిక అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామాలలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించామని, అంగన్ వాడీ లు, నర్సరీలలో పండ్ల చెట్లను పెంచేలా చర్యలు తీసుకుంటామని, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగిందని, గ్రామాలలో ప్రత్యేక అధికారులతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.ఈ సమావేశంలో డి.ఎఫ్.ఓ బత్తిని విశాల్ రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, జెడ్పీ ఇంచార్జి సీ.ఈ.ఓ నర్మద, పంచాయతీ రాజ్ ఎస్.ఈ సురేష్ వివిధ శాఖల అధికారులు, మండల అధికారులు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా నగరంలో ప్రెస్‌క్లబ్ ప్రారంభోత్సవం

**జర్నలిస్టుల హక్కుల కోసం చట్టం కావాలి**

**అధ్యయనం ప్రజాచైతన్య వార్తలు మరిన్ని రావాలి**

**ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జనం సమస్యల పరిష్కారానికీ 'కలం నకు' పని చెప్పాలి**

**జర్నలిస్టులంతా సంఘటితంగా హక్కులు సాధించుకోవాలి**

**టీడబ్ల్యూజేఎఫ్ కరీంనగర్ జిల్లా సమావేశంలో వక్తలు**




కరీంనగర్(జనసముద్రం న్యూస్):కార్మికులు మొదలు ఆయా రంగాల్లో పని చేసే ఉద్యోగులందరికీ ఉన్న చట్టాల మాదిరిగానే జర్నలిస్టులకూ హక్కులు కల్పించేలా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సంక్షేమ పథకాలూ అందేలా చట్టాలు తీసుకురావాలి. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగానే ఉంటూనే ఎన్నో జనం సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్యంలో ప్రధాన భూమిక పోషిస్తున్న జర్నలిస్టులు తమ హక్కుల కోసమూ సంఘటితంగా ఉండాలి. నిరంతర అధ్యయనం, ప్రజా చైనత్య కథనాలు అందిస్తూ సమాజశ్రేయస్సుల్లో తమకంటూ స్థానం పొందాలి' అని పలువురు వక్తలు వ్యాఖ్యానించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని భగత్‌నగర్‌లో టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌కబ్‌ను శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. అంతకు ముందు ముఖ్య అతిథులు, వివిధ రాజకీయపార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర, జాతీయనాయకులు జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన కరీంనగర మేయర్ వై.సునిల్‌రావు మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్‌కు అవసరమైన సౌకర్యాల కల్పనలో తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. తాను విద్యార్థి నాయకునిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించినప్పటి నుంచి మీడియా ప్రాధాన్యత, వారి అవసరం ఎంతగానో ఉందని నమ్ముతానన్నారు. ప్రభుత్వ వ్యవస్థల్లో ప్రజలకందించే సేవల్లో మీడియా కూడా నాలుగో స్తంభంగా ఉంటుందన్నారు. అనంతరం ఆల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల పేరుతో కొందరు ఇతర రంగాల్లో పని చేసే ఉద్యోగులు, వ్యాపారస్తులు అక్రిడిటేషన్‌కార్డులు పొందుతున్నారని, వారందరవీ రద్దు చేయించి, భవిష్యత్‌లో రాకుండా చర్యలు తీసుకోవాలని యూనియన్ నాయకులను కోరారు. నిజమైన జర్నలిస్టులు, ఫీల్డ్ మీద ఉంటూ నిరంతరం వార్తలు సేకరించే జర్నలిస్టుల్లో కొంతమందికి సంక్షేమాల్లో అన్యాయం జరుగుతోందని, వీటిపైనా పోరాడాలని, అందుకు తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రెస్‌క్లబ్ ప్రారంభోత్సవంతో జర్నలిస్టుల సమస్యల చర్చావేదికలకు, వారి సమావేశాలకు మంచి వేదికగా నిలుస్తుందని అన్నారు. మరో ముఖ్యఅ తిథి సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ 'కట్టుకథలకు, పెట్టుబడులకు పుట్టిన కొన్ని విష పత్రికలు జనం సమస్యలను గాలికొదిలేసి, వారి స్వయప్రయోజనాలే లక్ష్యంగా వార్తలు ప్రచురిస్తున్నాయి' అని అన్నారు. అలాంటి యాజమాన్యాల కింద పని చేసినప్పటికీ ఎంతో మంది జర్నలిస్టులు ప్రజాసమస్యలు వెలికి తీయడంలో వెనుకడుగు వేయడం లేదని, అది అభినందించదగ్గ విషయమన్నారు. తెలుగు రాష్ట్రాల్లో చిన్న పత్రికలు, చానెళ్లు ఎన్నో ఏర్పడ్డాయని, వీటి పుట్టుక మరింత అవసరమన్నారు. దాని వల్ల ఎన్నో సమస్యలు మరుగున పడిపోయే అవకాశం ఉండబోదని, ప్రస్తుత రోజుల్లో చిన్నపత్రికలు, చానెళ్లు ప్రభుత్వాలను వణికిస్తున్నాయన్నారు. కరీంనగర్‌లో ప్రారంభించిన ఈ ప్రెస్‌క్లబ్ అధ్యయన కేంద్రంగానూ జర్నలిస్టులు వినియోగించుకోవాలని కోరారు. వార్తలు రాసే ముందు నిజానిజాలు తెలుసుకుని ప్రచురించాలని, పక్షపాత ధోరణిలో కాకుండా ప్రజాహిత కథనాలు రాయాలని కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్ కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు నిరంతర అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంత్కైనా ఉందనిఅన్నారు. నేతలు చెప్పే ప్రసంగాలు, వారి ప్రకటన ప్రచురణేకాకుండా వాటి వెనుక ఉన్న మర్మం, జనహితమైనవా? కావా? అన్న కోణంలోనూ వార్తాకథనాల రచన మరింత పెరగాలన్నారు. ప్రస్తుతంలో రాష్ట్రంలోని ప్రభుత్వం రాబోయే రోజుల్లో అక్రిడిటేషన్ సంఖ్యను కుదించాలనే ఆలోచన చేస్తోందని, దీన్ని జర్నలిస్టులంతా సంఘటితంగా అడ్డుకుని పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కరీంనగర్‌లో ప్రెస్‌క్లబ్ ఏర్పాటుకు కృషి చేసిన సంఘం సభ్యులను అభినందించారు. అనంతరం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్‌కు వచ్చే విలేకరులు ఇక్కడికి గోడు వెళ్లబోసుకునేందుకు వచ్చే బాధితులకు అండగా నిలిచి వారి పక్షాన వార్తలు అందించాలన్నారు. ఇతర మీడియా పత్రికలు చదవాలని, ఒక టీవీ సైతం ఏర్పాటు చేసుకుని చానెళ్ల ద్వారా నిరంతర వార్తకథనాలనూ పరిశీలించాలన్నారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టుల ఇండ్ల సమస్యలు సహా పలు సంక్షేమాల కోసం ప్రభుత్వానికి ఇప్పటికే విన్నవించామన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఆర్నెళ్లు మాత్రమే గడుస్తుండటంతో జర్నలిస్టుల సమస్యల పరిష్కార పోరాటానికి కొంత విరామం ఇచ్చామని, రాబోయే రోజుల్లో స్పందించని పక్షంలో ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ నాయకులు ఆనందం మాట్లాడుతూ సభాప్రారంభోత్సవానికి వచ్చిన పాలక, ప్రతిపక్ష నాయకులను ఇక్కడి ప్రెస్‌క్లబ్‌కు శాశ్వత స్థలంలో భవన నిర్మాణమూ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఫెడరేషన్ సభ్యులు, కార్యవర్గంతో సమావేశమై భవిష్యత్ కార్యచరణపై రాష్ట్ర, జాతీయ నాయకులు చర్చించారు. ఈ ప్రెస్‌క్లబ్ ప్రారంభోత్సవంలో టీడబ్ల్యూఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కొమ్మెర తిరుపతిరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి సురేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ జోగిరెడ్డి, ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండోజు శ్రీకాంత్ సహా జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొండ సత్తయ్య,హుజూరాబాద్ డివిజన్ అధ్యక్షులు యోహాన్, జిల్లా కమిటీ సభ్యులు, చట్ల శంకర్, రమేష్, సతీష్, భానుచందర్, రవికృష్ణ, రఫీక్, గణేష్, వెంకటరమణ, రాజు, సంతోష్, ఖాజాఖాన్, శ్రీనివాస్, శ్రీరాములు, నవీన్, శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, రామరాజు, ఎల్లస్వామి సహా వివిధ మండలాల నుంచి సుమారు వంద మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కరుణించిన వరుణుడు - ఓ మోస్తరు వర్షం

**జనసముద్రంన్యూస్, జూన్ 22, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి, దుర్గి. ఉదయం నుండే ఒకటే ఉక్కపోత తో అల్లాడిన ప్రజలు శనివారం సాయంత్రం కురిసిన వర్షానికి వాతావరణం కాస్త చల్లబడింది. సాయంత్రం యర్రబాలెం, పట్లవీడు, ముటుకూరు తదితర గ్రామాల పరిధిలో ఓ మోస్తరు వర్షం పడింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.**









## మిత్రుడు ఎర్రం శెట్టి అశోక్ కుటుంబాన్ని పరామర్శించిన చిలువేరు సమ్మయ్య గౌడ్

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం జనసముద్రం న్యూస్ జూన్ 22 కేసముద్రం మండలం గ్రామం తెలంగాణ: కేసముద్రం మండలం అమీనాపురం గ్రామానికి చెందిన తన స్నేహితుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రం శెట్టి అశోక్ తండ్రి ఎర్రంశెట్టి వీరస్వామి ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులు అవగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి యొక్క కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారూ...ఈ కార్యక్రమంలో లిసమ్మి గౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య,గాజుల రవి, వీరేందర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్,కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు ఘణపురపు అంజయ్య జన్మదిన వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 22 మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు ఘణపురపు అంజయ్య పుట్టిన రోజు పురస్కరించుకొని పట్టణ కేంద్రంలో ఫారెస్ట్ ఆఫీసర్ ఎదురుగా మహా అన్నదనం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగాఎమ్మెల్యే డా,, భూక్యా మురళి నాయక్ హాజరై ప్రారంభించడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ...పార్టీ కోసం పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని నిరంతరం పనిచేసే నాయకులు గణపురం అంజన్న ని అటువంటి వ్యక్తులు రాజకీయాలు ఉండాల్సిన అవసరం ఉన్నదని మాట్లాడటం జరిగిందిఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌడవరపు మోహన్ రావు, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు రామ్ షేట్టి వీరేందర్, ఓ బి సి స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాసు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆవుల సతీష్, ఎడ్ల రమేష్, టౌన్ ప్రధాన కార్యదర్శి చిరంజీవి బండారి, రామరాజు గాంధీ వీరన్న తదితరులు పాల్గొన్నారు...



## అనంతపురం లో షకీల్ షఫీగారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు

జనసముద్రం న్యూస్,అనంతపురంజిల్లా,జూన్22: అనంతపురం అర్బన్ సీసీసీ అధ్యక్షులు, ఆల్-హజ్ కే. ఎం షకీల్ షఫీ గారికి రాష్ట్ర ముతవల్లి అసోసియేషన్ వాక్ఫబోర్డ్ అధ్యక్షులు గా నియమించిన శుభ సందర్భంగా వారి స్వగృహం నందు పూల మలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపటం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు షౌకత్ ఖాన్, బాషా, షైక్ నూర్ తదితరులు పాలుగోన్నారు



## హెూం మంత్రి అనిత పై టోల్ చేసిన వ్యక్తి అరెస్టు. పోలీసుల అదుపులో....వర్రా రవీంద్ర రెడ్డి...??

అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ న్యూస్ రిపోర్టర్ జూన్ 22 జన సముద్రం న్యూస్ ఉమ్మడి కడప జిల్లా:మాజీ ముఖ్యమంత్రి సతీమణి వైఎస్ భారతి వ్యక్తిగత సహాయకుడుగా పనిచేస్తూ... సామాజిక మాధ్యమాల్లో... ప్రస్తుత హెూం మంత్రి అనిత సహా... ప్రతిపక్ష మహిళా నాయకురాళ్ళపై అసభ్య పోస్టింగ్స్ చేసేవాడనే ఆరోపణలు ఉన్న... వర్రా రవీంద్ర రెడ్డి కడప నుంచి కదిరి వెళ్ళే మార్గమధ్యంలో... పోలీసులు అదుపులోకి తీసుకొన్నారని సమాచారం...?? ఇక ఇతనికి కూడా చిప్ప కూడే..? ఊసలు లెక్కపెడుతూ జైలులో మగ్గాల్సిందే..? "ఉడుతకి ఎందుకు ఊర్లో పెత్తనము" అనే సామెత లాగా ఉంది.. అంటున్న రాజకీయ విశ్లేషకులు




## సమాజ శ్రేయస్సు కోసం యోగా

జనసముద్రం న్యూస్, జ్ఞానపురం,విశాఖపట్నం,జూన్22విశాఖపట్నంలోని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్లు, యోగా మరియు క్రీడా విభాగాలు సంయుక్తంగా 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకున్నాయి. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి, కళాశాల యోగా ఇన్‌ఛార్జ్ శ్రీ డి. రమేష్, అసిస్ట్. ప్రొఫెసర్- పొలిటికల్ సైన్స్ మరియు ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ్ బాబు సంయుక్త సమన్వయంతో, దైనందిన జీవితంలో యోగాపై ఈరోజు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంవత్సరం, అంతర్జాతీయ యోగా దినోత్సవం 2024 యొక్క థీమ్ "స్వయం మరియు సమాజం కోసం యోగా." ఈ థీమ్ యోగా సాధన యొక్క రెండు రెట్లు ప్రయోజనాలను నొక్కి చెబుతుంది: వ్యక్తిగత శ్రేయస్సును మెరుగుపరచడం మరియు మరింత సానుకూల మరియు సామరస్యపూర్వకమైన సమాజాన్ని పెంపొందించడం ఈ థీమ్ లక్ష్యం. కార్యక్రమంలో భాగంగా కళాశాల యోగా శిక్షకురాలు శ్రీమతి డి.స్వాతి విద్యార్థులతో తాడాసనం, వృక్షాసనం, ప్రాణాయామం, భ్రమరాసన్, కపాలాసన్ వంటి కొన్ని ముఖ్యమైన యోగా ఆసనాలను వేయించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నందుకు కళాశాల విద్యార్థులను మరియు అధ్యాపకులను ప్రిన్సిపాల్ డాక్టర్ షైజీ అభినందించారు. కార్యక్రమంలో 60 మంది ఎన్ఎస్ఎస్, యోగా మరియు క్రీడలు విద్యార్థులు, జర్నలిజం విభాగం అధ్యాపకులు బి. నవ్య పాల్గొన్నారు



## గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు అమరావతి రైతుల నీరాజనాలు.....అసెంబ్లీ దారి పొడవున విజయీభవ రాము అంటూ స్వాగత బ్యానర్లు ఏర్పాటు

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రమణ్యం.జూన్.22.-గుడివాడ ఎమ్మెల్యేగా రికార్డు మెజారిటీతో అఖండ విజయం సాధించిన రాముకు ఆత్మీయతత్కారం చేసిన రైతులు....-మందడం శ్రీ వేణుగోపాల స్వామివారి దేవస్థానంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే రాము.... రెండోరోజు అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనేందుకు వచ్చిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు అమరావతి రైతులు ఘన స్వాగతం పలికారు.అమరావతిలోని మందడం గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం వద్ద రాముకు పూల మాలలతో అమరావతి రైతులు జన స్వాగతం పలుకగా ...... మంగళ హారతులు ఇచ్చిన మహిళా రైతులు...... విజయ తిలకం దిద్దుతూ రామును ఆశీర్వదించారు. దుర్మార్గుడైన మాజీ కొడాలి నాని అసెంబ్లీలో అడుగుపెట్టకుండా...... చిత్తుచిత్తుగా ఓడించిన ఎమ్మెల్యే మీకు తామంతా రుణపడి ఉంటామని ఈ సందర్భంగా పలువురు రైతులు ఎమ్మెల్యే రాము వద్ద ప్రస్తావించారు. ముందుగా శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో ఎమ్మెల్యే రాము స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు ఇచ్చి.... స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. అమరావతి నిర్మాణంలో తన వంతు సహకారాన్ని తప్పకుండా చేస్తానని..... రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు చంద్రబాబు చేస్తున్న కృషిలో తాను కూడా భాగస్వామ్యం అవుతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. అసెంబ్లీకు వెళ్లే దారిలో విజయీభవ అంటూ పలుచోట్ల ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు అభినందన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన అమరావతి రైతులు.... ఎమ్మెల్యే రామును శాలువాలతో సత్కరించి.... ఆలింగనం చేసుకుంటూ ఆత్మీయ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.






## ప్రజల సమస్యలపై అధికారులు నేరుగా దృష్టిపెట్టాలి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం.జూన్.22.

ప్రజా ప్రతినిధులు చెప్పేవరకు వేసి చూడనవసరం లేదుగుడివాడ బస్టాండ్ సెంటర్లో రోడ్లపై ప్రవహిస్తున్న మురుగునీటి సమస్యను పరిష్కరించాలని.... మున్సిపల్ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే రాముగుడివాడ బస్టాండ్ సెంటర్ నుండి కోతిబోమ్మ సెంటర్ వరకు నూతన డ్రైనేజీ నిర్మాణ పనులు జరుగుతుండగా.... నిన్న సాయంత్రం కురిసిన వర్షాలకు తాత్కాలిక డ్రైన్లలో మురుగునీరు రోడ్లపై ప్రవహించడంతో ఆ రోడ్డుపై రాకపోకలు సాగించే వాహనదారులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుడివాడలో ప్రధాన ప్రాంతమైన బస్టాండ్ సెంటర్ రోడ్లపై మురుగునీరు నిలిచి ఉండడంతో ఆ ప్రాంతమంతా దుర్గంధంగా మారింది. మురుగు నీటిలోనే వాహనదారులు ,ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమస్య పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాల్సిందిగా ఫోన్ చేసి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు చెప్పేవరకు వేచి చూడకుండా..... సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అధికారులతో అన్నారు. ప్రజా సమస్యల పరిష్కరించేందుకు అధికారులు చేసే ప్రయత్నాలను..... ప్రభుత్వపరంగానే కాకుండా వ్యక్తిగతంగా తాను, అన్ని విధాలుగా అండగా ఉంటానని ఈ సందర్భంగా రాము అధికారులకు తెలిపారు.

# ఏ శాఖలో తప్పు జరిగిన...!! ఎంతటి వారినైనా.. గాడు లో పెట్టడం నా నైజం అంటున్న డిప్యూటీ సీఎం

## పవన్ ఎఫెక్ట్ - చంద్రబాబు అలర్ట్, కీలక మార్పు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 22 జనసముద్రం న్యూస్ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువు తీరింది. పాలనా పరంగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. అధికార యంత్రాంగ ప్రక్షాళన మొదలైంది. ఏపీ అసెంబ్లీ కొలువు తీరనుంది. ఇదే సమయంలో గత ప్రభుత్వ నిర్ణయాల పైన సమీక్ష మొదలైంది. గత ప్రభుత్వ పథకాల పేర్లను ప్రస్తుత ప్రభుత్వం మార్పు చేసింది. ఇదే సమయంలో పవన్ కల్యాణ్ ఎఫెక్ట్ తో నిర్ణయాల విషయంలో చంద్రబాబు అలర్ట్ అయ్యారు. పేర్ల మార్పులో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఏపీలో గత ప్రభుత్వం అమలు చేసిన పథకాల పేర్ల మార్పు మొదలైంది. ఇందుకు సంబంధించి కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం జగనన్న విద్యాదీవెనగా కొనసాగుతున్న పథకాన్ని పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌గా మార్చారు. వైఎస్ఆర్ కల్యాణమస్తు పథకం చంద్రన్న పెళ్లి కానుకగా మారింది. వైఎస్ఆర్ విద్యోన్నతి పథకం పేరును ఎన్టీఆర్ విద్యోన్నతిగా మారుస్తూ ఆదేశాలు ఇచ్చారు. జగనన్న విదేశీ విద్యా దీవెన ఇకపై అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధిగా మారనుంది. జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం పథకం సివిల్ సర్వీస్ పరీక్ష ప్రోత్సాహకాలుగా కొనసాగనుంది.ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాల కల్పనకు గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 'నాడు-నేడు' పథకం పేరును చంద్రబాబు ప్రభుత్వం మార్చింది. ఇక నుంచి స్కూల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్‌మెంట్ (%ూ××%) పేరుతో ఆ స్కీమ్‌ను అమలు చేయనుంది. వైఎస్సార్ ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకం పేరును కూటమి ప్రభుత్వం మార్చింది. 'ఆంధ్రప్రదేశ్ ఉచిత వ్యవసాయ విద్యుత్' పథకంగా మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇలా పథకాల మార్పులో పవన్ కల్యాణ్ ఎఫెక్ట్ కనిపిస్తోంది.



2014-19 కాలంలో నాటి టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలకు ఎక్కువగా ఎన్టీఆర్ - చంద్రబాబు పేర్లతో అమలు చేసింది.పవన్ కల్యాణ్ పలు సందర్భాల్లో పథకాలకు వ్యక్తుల పేర్లు పెట్టటం పైన అభ్యంతరం వ్యక్తం చేసారు. మహనీయుల పేర్లు కాకుండా వీరి సొంత మనషుల పేర్లు పథకాలకు పెట్టటం ఏంటని ప్రశ్నించారు. దీంతో, ప్రభుత్వంలో కీలకంగా మారిన పవన్ అభిప్రాయాలకు వీలుగా పథకాల పేర్ల విషయంలో నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఒకటి, రెండు పథకాలకే ఎన్టీఆర్ - చంద్రబాబు పేర్లను పరిమితం చేసారు. ఏపీ పేరును ప్రధనంగా హైలైట్ అయ్యేలా పథకాల పేర్లను ఖరారు రానున్న రోజుల్లో మార్పు చేసే పథకాలకు ఎలాంటి పేర్లు ఖరారు చేస్తారో చూడాలి.

# ఏపీ లిక్కర్ స్కామ్ లో మాజీ ముఖ్యమంత్రి...? పెద్ద రెడ్డి..? వేల కోట్లు స్వాహా...??

## ఏపీ లో ఎన్డీయే కూటమి అధికారం లోకి రాగానే ఏపీ లిక్కర్ స్కామ్ మీద వ్యూహాత్మకంగా అడుగులు...

## సీబీఐ చేతికి ఏపీ మద్యం స్కాం కేసు...?


అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 22 జనసముద్రం న్యూస్ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ హయాంలో మద్యం విధానంపై అనేక ఆరోపణలు ఉన్నాయి... ఒక్క ఇంటర్నేషనల్ లేదా నేషనల్ బ్రాండ్ మద్యం ఐదేళ్లలో ఏపీలో దొరకలేదు.. అంతే కాదు బూమ్ బూమ్ లాంటి విచిత్రమైన బ్రాండ్లు పుట్టుకొచ్చాయి.. నాలుగున్నర సంవత్సరం దుకాణాల్లో ఎక్కడా ఆన్ లైన్ పేమెంట్ అనే వ్యవస్థ లేదు.. అంతే కాక పేరుకు ప్రభుత్వం కానీ.. మద్యంతయారీ దగ్గరనుంచి, రీటైల్ దుకాణాల్లో ఉండే సిబ్బంది వరకూ మొత్తం వైసీపీ చెందిన వారే ఉన్నారు... చివరికి రవాణా కూడా వారి కనుసన్నల్లోనే జరిగింది... దీంతో అసలు ఎంతకు అమ్ముతున్నారు...ఎంత మద్యం ఆదాయం అన్నది వారు రాసిందే లెక్క. ఇలాంటి పరిస్థితుల్లో వేల కోట్ల లిక్కర్ స్కాం జరిగిందని.. పూర్తి బాధ్యత పెద్ద రెడ్డి...! మాజీ ముఖ్యమంత్రి.. నని చాలా కాలంగా ఆరోపణలు ఉన్నాయి... టీడీపీ, బీజేపీ, జనసేన ఈ ఆరోపణలు చేస్తున్నాయి.... ఇప్పుడు ఆ పార్టీల కూటమి అధికారంలోకి రావడంతో లిక్కర్ కేసుపై దృష్టి పెట్టారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో ఒక్క పాత బ్రాండ్ అమ్మకానికి లేదు. ఆ బ్రాండ్ తాగిన తర్వాత ఎదిరించిన వాళ్ళను చంపేయడం చనిపోయిన వాళ్లకు వాళ్లను రూపు నామాలు లేకుండా చేయడం వైసిపి వారి నైజం... అన్నీ వైసీపీ నేతల డిస్టిలరీల్లో తయారయ్యే ఊరూపేరూ లేని మద్యాన్ని అమ్మారు.. ఎక్స్చేంజి డిపార్ట్మెంట్ వాళ్ళకు , షాపుల్లో పనిచేస్తున్న వర్కర్లు కు "టార్గెట్లు" పెట్టి మరీ అమ్మించారు.. . వాటిలో విష రసాయనాలు ఉన్నాయని నివేదికలు వచ్చినా పట్టించుకోలేదు.. మద్యం ఎవరు తయారు చేశారు..ఎవరి గుప్పిట్లో తయారీ ఉంది.. వంటి వివరాలన్నీ బయటకు వచ్చాయి. అనే విషయం మీద. స్వయంగా ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి కూడా గతంలో బయట పెట్టారు... ఇప్పటికే కేంద్రానికి లెక్క లేనన్ని ఫిర్యాదులు అందాయి...!! ఆధారాలతో సహా టీడీపీ ఫిర్యాదు చేసింది....రఘురామ కృష్ణంరాజు స్వయంగా ల్యాబుల్లో మద్యాన్ని టెస్టులు చేయించి రిపోర్టులు కేంద్రానికి సమర్పించారు... ఏపీ బీజేపీ అధ్యక్షురాలు ఫిర్యాదు చేశారు. గతంలో ప్రముఖ మద్యం కంపెనీలు కూడా .. కేంద్రానికి ఫిర్యాదు చేశాయి.. గురువారం రాత్రి చంద్రబాబును కలిసిన బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు.. గడిచిన ఐదేళ్లలో వివిధ శాఖల్లో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని కోరినట్లు తెలిపారు.దీంతోపాటు విద్యుత్ సెక్టార్‌లో స్మార్ట్ మీటర్లు, %ఖూరా%ల్లో భారీ కుంభకోణాలు జరిగినట్లు బీజేపీ నేతలు చంద్రబాబుకు సూచించినట్లు చెప్పారు...సాంఘీక సంక్షేమ శాఖలోనూ అవినీతి జరిగిందని, వైసీపీ అవినీతిపై సీబీఐ,




ఈడీలకు ఫిర్యాదు చేస్తామని బీజేపీ నేతలు వెల్లడించారు.. లిక్కర్ స్కామ్‌పై విచారణ జరపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు పురందేశ్వరి లేఖ రాశారు, ఈ మేరకు.. లిక్కర్ పేరుతో వైసీపీ నేతలు జేబులు నింపుకున్నారని, ఏపీలో నాణ్యమైన లిక్కర్ అందించాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. పురందేశ్వరి ప్రధానంగా లిక్కర్ కేసుపైనే దృష్టి పెట్టారు. వైసీపీ ప్రభుత్వం ఓడిపోగానే "బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా ఉన్న వాసుదేవరెడ్డి" పారిపోయే ప్రయత్నం చేశారు. తనతో పాటు చాలా రికార్డుల్ని తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఆయన దొరికిపోయారు. ఆయనపై ఇప్పటికే సీఐడీ కేసు నమోదయింది.. ఏపీలో ఐదేళ్ల పాటు సాగిన దోపిడీ వ్యవహారం అంతా పూసగుచ్చినట్లుగా వివరించి... అసలు నిందితుల్ని జైలుకు పంపి.. తాను బయటపడేందుకు ఏపీబీసీఎల్ మాజీ ఎడీ వాసుదేవరెడ్డి సిద్ధమయ్యారని అంటున్నారు.. ఏపీలో దర్యాప్తు సంస్థలు లిక్కర్ కేసుపై దర్యాప్తు చేస్తే.. అది కక్షసాధింపుగా ప్రచారం చేస్తారు. కానీ సీఐడీ విచారణలో వాసుదేవరెడ్డి వద్ద దొరికిన సాక్ష్యాలకు.. తమ వద్ద ఉన్న సాక్ష్యాలతో సీబీఐ విచారణచేయిస్తే.. అసలు కింగ్ పిన్ దొరికిపోతారని టీడీపీ నేతలు భావిస్తున్నారు.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ తో సంబంధం ఉన్న "అరబిందో శరత్ చంద్రారెడ్డి కంపెనీ".. కూడా ఈ స్కామ్‌లో కీలక పాత్ర పోషించినట్లుగా ఇప్పటికే పత్రాలు బయటకు వచ్చాయి. అనుకున్నట్లుగా జరిగితే జగన్మోహన్ రెడ్డి.. పెద్ద రెడ్డి పై సీబీఐ ఫ్రెష్ కేసులు రెడీ చేయడం ఖాయమేనని అనుకోవచ్చు. అని నిపుణులు, రాజ్యాంగ విశ్లేషకులు చెప్పుకొస్తున్నారుదీన్ని బట్టి చూస్తే ఆంధ్ర రాష్ట్రంలో వైసిపి వాళ్లు చాప చుట్టేయడం బెటర్ అంటున్న ప్రజలు, సీనియర్ రాజకీయ నాయకులు, విశ్లేషకులు అక్కడక్కడ చెప్పుకుంటున్నారని వినికిడి..

# జిల్లాలో అతిసారం, డెంగ్యూ వ్యాదులను అరికట్టేందుకు చర్యలు. డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్. జూన్.22ఏలూరు : శనివారం స్థానిక జిల్లా గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ రాజ్ సిబ్బందితో సీజనల్ వ్యాధులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ ఓ.హెచ్.ఎస్.ఆర్ ట్యాంకులను క్రమం తప్పకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయించి పంచాయతీ సెక్రటరీ ధ్రువీకరణ పత్రాన్ని అందజేయాల్సి ఉందన్నారు. అలాగే త్రాగునీటి శాంపిల్స్ సంబంధిత ల్యాబ్ నందు టెస్టింగ్ జరుగుతుందో లేదో పర్యవేక్షించాలి అన్నారు. ఓ.హెచ్.ఆర్.ఎస్ ట్యాంక్ స్టెయిర్ కేస్ ప్యానల్స్ ఖాళీలు లేకుండా మరమ్మతులు చేయించాలన్నారు. ఈవోపీఆర్డి పంచాయతీ సెక్రెటరీ ప్రతిరోజు గ్రామాలలో పారిశుభ్రతను మానిటర్ చేయాలని ఆదేశించారు. ఏ గ్రామంలో చూసిన రోడ్లు వెంబడి చెత్త డంపింగ్ యార్డును తల్పిస్తుందని పంచాయతీ సెక్రటరీ పర్యవేక్షణ కొరవడిందన్నారు. పంచాయతి సెక్రటరీ, ఈఓపిఆర్డి ఏ ఏ ప్రాంతాల్లో చెత్త పోగుపడుతుందో గ్రహించి తరలింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. పైపులైన లీకేజీలు అరికట్టకపోతే త్రాగునీరు కలుషితమయ్యి డయేరియా ప్రబలుతుందని వెంటనే లీకేజీలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓ.హెచ్.ఆర్.ఎస్, ఎస్.ఎస్, పిడబ్ల్యుడి ట్యాంకుల నీటి నిల్వలను తరచు టెస్టింగ్ చేయించాలని, అలాగే గృహాల్లో వినియోగించే ట్యాంకులను కూడా టెస్టింగ్ చేయడంతో పాటు శుభ్రంగా ఉంచుకునేటట్టు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జూలై 1 నుండి ఆగస్టు 31 వరకు "స్టాప్ డయేరియా కాంపెయిన్" నినాదంతో డయేరియా నియంత్రణపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగితుందని. స్టాప్ డయేరియా కాంపెయిన్ కార్యక్రమం విజయవంతం చేయడానికి జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ జిల్లాస్థాయిలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసారని. ప్రత్యేక ప్రణాళిక ద్వారా డయేరియా నియంత్రణపై ప్రజల్లో అవగాహన కలిగించడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలు మేరకు



డయేరియా భారిన పడితే బాధితులకు సత్వరమే వైద్య సేవలు అందించడం జరుగుతుందని అయితే సీజన్ మారినందున ప్రజలు అందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం సమాచారం, అవగాహన, ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. శానిటేషన్, పరిసరాల పరిశుభ్రత, శుద్ధమైన త్రాగునీరు తదితర అంశాలలో పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ, గ్రామీణ నీటి యాజమాన్య సంస్థ, విద్యా శాఖ సంయుక్త, వైద్య శాఖ ఆధ్వర్యంలో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలతో తయారు చేసినందున త్వరలో కార్యాచరణ చేపట్టడం జరిగితుందని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను సందర్శించి సందర్శించి ఏమైనా డయోరియా కేసులు నమోదు అయితే డేటాను పరిశీలించి వెంటనే చర్యలను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డి..యల్.పి.ఓలు చంద్రశేఖర్, రాజావుల్లా, విస్తరణ అధికారి సరళ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపి కార్యకర్త పై వైసిపి కార్యకర్తలు దాడి

జనసముద్రంన్యూస్, జూన్ 22,మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్.పట్టణంలోని 30వ వార్డులో టిడిపి కార్యకర్తపై వైసీపి కార్యకర్తలు దాడి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కంభంపాటి మరియ బాబు టిడిపి కార్యక్రమాల్లో యాక్టివ్ గా పాల్గొంటున్నారని, గతంలో వైసీపీ కార్యకర్తలు వార్నింగ్ ఇచ్చారు. కానీ మరియబాబు తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూనే ఉన్నాడు. ఎన్నికల సమయంలో 68వ బూత్ లో బూత్ ఏజెంట్ గా కూడా కూర్చున్నాడు, అదే బూత్ కు సంబంధించిన వైసిపి బూత్ ఏజెంట్ కోట రాజేష్ కూర్చున్నాడు. అప్పటినుంచి కంభంపాటి మరియబాబును టార్గెట్ చేశారు. 68వ బూత్ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి వార్డ్. ఆ వార్డులో కూడా జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి మెజారిటీ రావడంతో ఎలాగైనా సరే కంభంపాటి మరియబాబు పై దాడి చేయాలని పగడ్బందీగా ప్లాన్ చేసి ఎవరు లేని టైంలో వాదనలకు దిగి దాడికి పాల్పడ్డారు. దాడి చేసిన వైసీపీ కార్యకర్తలు కోట రాజేష్ , కోట కోటయ్య , వేల్పుల చిన బాబు , శాంతకుమారి , కోట సిలువమ్మ కుటుంబ సభ్యులు దాడిలో పాల్గొన్నారు. గాయపడిన కంభంపాటి మరియబాబు ప్రస్తుతం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు.

